జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

సంపుటి 5 సంచిక 62 | హైదరాబాద్, డిసెంబరు 23 గురువారం 2021 | 8 పేజీలు | వెల : 5.00

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

## టీఆర్ఎస్ ప్రభుత్వ తీరుపై..
# అమిత్ షా గుస్సా

**చావు డప్పు, ఇతర నిరసన కార్యక్రమాలు, కేసీఆర్ వ్యాఖ్యలపై ఆగ్రహం**

**ప్రజల దృష్టి మళ్లించేందుకు తమాషాలు చేస్తున్నారని ధ్వజం**

**తెలంగాణ ప్రభుత్వంపై యుద్ధం చేయాలని రాష్ట్ర నేతలకు ఆదేశం**

**రాష్ట్రంలో పర్యటిస్తానని, ఎలా అడ్డుకుంటారో చూద్దామని వ్యాఖ్య**

**రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా దూసుకుపోవాలని సూచన**



హైదరాబాద్/న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వంపై, బీజేపీ నాయకులపై రాష్ట్ర ప్రభుత్వ తీరును, అధికార టీఆర్ఎస్ చేపడుతున్న నిరసన కార్యక్రమాలను కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సీరియస్‌గా తీసుకున్నారు. బీజేపీ నాయకులకు చావు డప్పు కొట్టాలని, వారి పర్యటనలను అడ్డుకోవాలని ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపునివ్వడంపై, ఉరికిస్తామంటూ వ్యాఖ్యానించడంపై తీవ్రస్థాయి లో మండిపడ్డారు. రాష్ట్రానికి కేంద్రం చేదోడువాదోడుగా ఉంటూ అన్ని విధాలుగా ఆదుకుంటుంటే, కేసీఆర్ ప్రభుత్వం తన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకు తమాషాలు చేస్తోందని ధ్వజమెత్తినట్టు సమాచారం. మంగళవారం ఢిల్లీలో రాష్ట్ర బీజేపీ నేతలు పలువురితో అమిత్ షా సమావేశమయ్యారు. సుమారు 30 నిమిషాలు కొనసాగిన భేటీలో కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, ధర్మపురి అరవింద్, డీకే అరుణ, ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, జితేందర్‌రెడ్డి, విజయశాంతి, వివేక్, గరికపాటి మోహన్‌రావు, బంగారు శృతితో పాటు ఇటీవల బీజేపీలో చేరిన విఠల్, తీన్మార్ మల్లన్నలు పాల్గొన్నారు. సంజయ్, కిషన్‌రెడ్డిలతో అమిత్ షా విడివిడిగా భేటీ అయ్యారు.

**రాష్ట్రంలో పర్యటన ఖరారు చేయండి**

తెలంగాణలో వెంటనే తన కార్యక్రమాన్ని ఖరారు చేస్తే అందులో తాను పాల్గొంటానని, తన పర్యటనను ఎలా అడ్డుకుంటారో చూద్దామని అమిత్ షా వ్యాఖ్యానించారు. రెండో విడత ప్రజాసంగ్రామ యాత్ర లేదా మరేదైనా పార్టీ కార్యక్రమం ఏర్పాటు చేస్తే రాష్ట్రంలో రెండురోజుల పాటు పర్యటించేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలియజేశారు. టీఆర్ఎస్ నిరసన పద్ధతులను, విధానాలను ఉపేక్షించే పరి స్థితి లేదని, గట్టిగా ఎదుర్కోవాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రభుత్వంపై యుద్ధం చేయాలని, జాతీయ పార్టీగా రాష్ట్ర పార్టీకి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

## సీఎస్... రూ.10వేలు చెల్లించండి: హైకోర్టు

హైదరాబాద్: నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ జీవోపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా సీఎస్ సోమేష్ కుమార్‌పై హైకోర్టు అసంతృప్తిని వ్యక్తం చేసింది. జీవో 123 చట్టబద్ధతపై 2016లో దాఖలైన పిటిషన్లపై హైకోర్టు విచారణ చేసింది. కౌంటర్లు దాఖలు చేయాలని లేదా హాజరు కావాలని గత నెలలో సీఎస్‌ను హైకోర్టు ఆదేశించింది. కౌంటర్లు దాఖలు చేయనందుకు సీఎస్ సోమేష్ కుమార్‌పై హైకోర్టు అసహనం వ్యక్తం చేసింది. అంతే కాకుండా హాజరు మినహాయింపు కోసం పిటిషన్ కూడా వేయలేదని సీఎస్‌పై హైకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. రూ.10వేలు చెల్లించాలని సీఎస్ సోమేష్ కుమార్‌కు సీజే ధర్మాసనం ఆదేశించింది. పీఎం కొవిడ్ సహాయ నిధికి రూ.10వేలను చెల్లించాలని సీఎస్‌ను హైకోర్టు ఆదేశించింది.

# రాష్ట్ర వ్యాప్తంగా రైతులను కలవాలని కాంగ్రెస్ నిర్ణయం



హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా రైతుల వద్దకు వెళ్లాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. రాష్ట్రంలోని 8 ఉమ్మడి జిల్లాల పరిధిలో ఈనెల 24 నుంచి వచ్చే నెల 3వ తేదీ వరకు రైతాంగాన్ని కలవడం ద్వారా టీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు వారిని మోసగిస్తున్న విధానాన్ని వివరించాలని పార్టీ నేతలు నిర్ణయించారు. ఈ పర్యటనల్లో భాగంగా ఉమ్మడి జిల్లాల పరిధిలో ఒక్కొక్క రోజు ఆ జిల్లా పరిధిలోని రెండు లేదా మూడు ప్రాంతాల్లో రైతులను కలుస్తారు. రచ్చబండపై వారితో మాట్లాడి పూర్తి స్థాయిలో వారి సమస్యలను అవగాహన చేసుకోవడం ద్వారా రైతాంగ ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించుకునే ప్రణాళికతో వెళ్లనున్నారు. ధాన్యం కొనుగోళ్ల సమస్య ఎందుకు వచ్చింది, ఈ విషయంలో టీఆర్ఎస్, బీజేపీలు ఏ విధంగా రైతులను మభ్యపెడుతున్నాయో పూర్తిస్థాయిలో తెలియజేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో తెలంగాణ రైతాంగానికి జరిగిన మేలు, ఆ పార్టీ హయాంలో నిర్మించిన ప్రాజెక్టుల వల్ల జరిగిన అభివృద్ధిని కూడా రైతులతో పంచుకోవాలని నిర్ణయించారు. ఈ మేరకు టీపీసీసీ కిసాన్‌సెల్ నేతృత్వంలో షెడ్యూల్ రూపొందించారు.

# పీయూష్ గోయల్ క్షమాపణ చెప్పాలి: హరీశ్‌రావు



హైదరాబాద్: దిల్లీ వెళ్లిన రాష్ట్ర మంత్రులను ఉద్దేశించి కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరంగా ఉన్నాయని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఆయన కేంద్రమంత్రిగా కాకుండా రాజకీయ నేతలా మాట్లాడారని ఆక్షేపించారు. 70లక్షల మంది రైతుల తరఫున రాష్ట్ర మంత్రులు దిల్లీ వెళ్లారని హరీశ్ చెప్పారు. మంగళవారం దిల్లీలో పీయూష్ గోయల్ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ హరీశ్‌రావు బుధవారం మీడియాతో మాట్లాడారు. "పీయూష్ గోయల్ మంత్రులను 'మీకేం పని లేదా' అని చేసిన వ్యాఖ్యలు చాలా చాలా అభ్యంతరకరం. ఇది యావత్ తెలంగాణ ప్రజానీకాన్ని అవమానపరచడమే. 70లక్షల రైతు కుటుంబాల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం. పీయూష్ గోయల్ తక్షణమే ఆయన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని. బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నా అన్నారు. హొతెరాస పార్టీ పుట్టుకనే తెలంగాణ కోసం. మా పుట్టుకహొతెలంగాణ జాతి ప్రయోజనాల కోసం అనేక త్యాగాల పునాదుల మీద తెలంగాణను సాధించాం, మాకు మా రాష్ట్రం.. 70లక్షల మందిహొరైతు ప్రయోజనాల కంటే ఏదీ ముఖ్యం కాదని తెలిపారు.

**భాజపా నేతలను కలిసేందుకు సమయముందా?**

రైతుల ప్రయోజనాల కోసమే దిల్లీకి వచ్చాం. రాష్ట్ర ప్రభుత్వ బృందాన్ని అవమానించే హక్కు పీయూష్ గోయల్‌కి ఎక్కడిది? హొమూడు రోజుల పాటు మంత్రులు కలిసేందుకు (మిగతా 5లో..)



## అంబేద్కర్ ఆశయాలే..
# వారధిగా స్నేహ సంస్థలు: ఆర్.లింబాద్రి



హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి ) : అంబేద్కర్ అంటేనే దార్శనికతకు , స్ఫూర్తికి మారు పేరు అన్నారు తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ . లింబాద్రి . నాంపల్లి లోని తెలుగు యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన స్నేహ సంస్థల 21 వ వార్షికోత్సవ వేడుకల ద్వితీయ భాగంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు . విశిష్ట అతిధిగా పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ లక్ష్మి కాంత్ రాథోడ్ ,అతిధులుగా డాక్టర్ కటికల శివ భాగ్యారావు లు పాల్గొనగా సభాధ్యక్షత ప్రముఖ అంబేద్కరిస్ట జె బి రాజు వహించారు . ఈ సందర్భంగా లింబాద్రి మాట్లాడుతూ తాను హైదరాబాద్ లో విద్యాభ్యాసం చేసేటప్పుడు ఇద్దరు బహుజన నాయకులను అనుసరించే వారమని అందులో జె బి రాజు ఒకరున్నారు . అంబేద్కర్ ఆశయాలను పాటించే వారు ఐక్యంగా ఉంటేనే బహుజన రాజ్యాధికారం సాధ్యమవుతుంది అన్నారు . కొలంబియా యూనివర్సిటీ ప్రపంచంలోకెల్ల అత్యంత ప్రభావిత వ్యక్తిగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ను గుర్తించారన్నారు . ఆయనిచ్చిన హక్కుల వల్లే మనమీ అభివృద్ధి సాధించగలిగా మన్నారు . ఆయనను ఆదర్శంగా తీసుకుని 16 సంస్థలను స్థాపించి బహుజనులకు సేవ చేస్తున్న శివ భాగ్యారావు అభినందనీయుడన్నారు . ఈ యత్నంలో అందరూ ఆయనకు అండగా నిలవాలన్నారు .

**ప్రొఫెసర్ లక్ష్మీ కాంత్ రాథోడ్ మాట్లాడుతూ**

విద్యారంగం , మీడియా రంగంలో స్నేహ సంస్థలు చేస్తున్న సేవలు అసామాన్యమైనవని అన్నారు . గత 20 సంవత్సరాలుగా ఈ రంగాలలో బహుజనాభివృద్ధికి విశిష్ట మైన కృషి చేస్తున్నారన్నారు. తాను ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్నప్పుడే స్నేహ సంస్థల సమాజ సేవ తెలుసన్నారు . అందరూ చేదోడు వాదోడు గా నిలబడి సంస్థకు చేయూతనందించాలని అన్నారు .

**డాక్టర్ కటికల శివ భాగ్యారావు మాట్లాడుతూ**

స్నేహ సంస్థలకు బలం, బలగం తమ సిబ్బంది , సభ్యులు , స్నేహ కుటుంబ సభ్యులు అన్నారు . 18 మార్చ్ నాడు అంబేద్కర్ జీవితంలో జరిగిన (మిగతా 2లో..)

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
—డా. బి.ఆర్ అంబేద్కర్
BUSINESS v/s SOCIAL ENGINEERING
20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?
మీరే చెప్పండి
BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్ట్నర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు
SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.
స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది
అంబేద్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేద్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం
అంబేద్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది
మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
—డా. బి.ఆర్ అంబేద్కర్
జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

# అంబేద్కర్ ఆశయాలే ..వారధిగా స్నేహ సంస్థలు: ఆర్.లింబాద్రి



















(మొదటిపేజీ తరువాయి)

సంఘటన కారణంగానే హక్కుల కొరకు పోరాడటం ప్రారంభించానని, నేడు 21 సంవత్సరాలు పూర్తీ చేసుకున్న స్నేహ సంస్థల స్థాపనకు మూలకారణం నాటి సంఘటనే అన్నారు . దేశంలో మొట్ట మొదటి సారిగా ప్రతి నియోజకవర్గ ఒక నియోజకవర్గానికి మీడియా యజమానిగా చేస్తున్నది స్నేహ సంస్థలేనని అన్నారు . దేశ జనాభాలో అధికంగా ఉన్న బిసి లు నాయకత్వం చేపట్టి మిగతా బహుజన వర్గాలకు సమన్యాయం జరిగేలా చేయాలన్నదే స్నేహ సంస్థల లక్ష్యం అన్నారు . ఈ దిశగా ప్రయత్నిస్తున్న ప్రతీ ఒక్క బహుజనుడిని సన్మానించుకోవడం మన ధర్మం అన్నారు . బహుజన విద్యార్థులకు ప్రతీ జిల్లాలో ఒక డార్మిటరీ ఉండేలా కృషిచేయాలన్నది స్నేహ సంస్థల చిరకాల వాంఛ అని అన్నారు . ఎవరో వస్తారని ఎదురుచూడకుండా బహుజన సంస్థలను అభివృద్ధి చేసుకునే బాధ్యత మన బహుజనులదే అన్నారు .



ప్రజాపాలన 2022 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్య మండలి చైర్మన్. స్నేహ గ్రూప్ చైర్మన్ కటికల శివ భాగ్య రావు, ప్రొఫెసర్ శ్యాంసుందర్, హెచ్ ఆర్ పద్మా శర్మ, పౌర సంబంధాల అధికారి భూరాన్ ప్రభాకర్ తదితరులు

**జెబి రాజు మాట్లాడుతూ**

పే బ్యాక్ టు సొసైటీ అనే సిద్దాంతంతో 16 సంస్థలు స్థాపించడమే కాకుండా వాటిని అభివృద్ధి చేసి బహుజనుల అభివృద్ధికి పాటుపడుతున్న కటికల శివ భాగ్యారావు కు బహుజనుల తరపున కృతజ్ఞతలు తెలిపారు . మీడియా లేకుండా ఉద్యమం నిర్మాణం జరగదన్నారు . అంబేద్కర్ ఉద్యమాన్ని ప్రారంభించిన సమయంలోనే మూక్ నాయక్ అనే పత్రికను స్థాపించిన విషయాన్ని గుర్తు చేశారు . బోధించు , సమీకరించు , పోరాడు అన్న సిద్ధాంతాన్నే నాటి నుండే ప్రారంభించడం జరిగిందన్నారు . నేటి బహుజన నాయకులంతా పూలె , అంబేద్కర్ సిద్ధాంతాలను పాటించినవారే అన్నారు . మూగవాళ్లకు నాయకుడిని అనే పదం స్ఫురించేలా మూక్ నాయక్ పేరును పత్రికకు పెట్టారన్నారు . జనతా పత్రిక , ప్రబుద్ధ భారతి పత్రికలు ఆయన స్థాపించినవే అన్నారు . ఆయన ఆశయాల నుండి వచ్చిందే ప్రజాపాలన పత్రిక అన్నారు . బహుజన సమస్యలకు గొంతుకగా స్నేహ ఛానల్ , మాస్టర్ కీ ఛానల్ నిలుస్తున్నాయన్నారు . బహుజనులకు రాజ్యాధికారం లక్ష్యంగా ఎనలేని కృషి చేస్తున్న శివ భాగ్యారావు కి బహుజనులు అందరూ తోడ్పాటు నందించాలని అన్నారు .

**బురాన్ ప్రభాకర్ మాట్లాడుతూ**

బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా ఏర్పడిన స్నేహ గ్రూప్ సంస్థలలో ఒక అనుబంధ సంస్థగా ఏర్పడిందే ప్రజా పాలన జాతీయ తెలుగు దినపత్రిక అని .2017లో ప్రారంభమైన ఈ పత్రిక నాటి నుండి నేటివరకు బహుజనుల సమస్యలకు గొంతుకగా మారడమే కాకుండా ,వాటి పరిష్కారంలో సైతం మా పాత్రికేయ మిత్రులు చేస్తున్న కృషి ప్రశంసనీయం అన్నారు . ఈ ప్రజా పాలన దినపత్రికను రెండు తెలుగు రాష్ట్రాలలోని అన్ని మండలాల్లో పత్రికాధిపతులను చేయాలన్నదే కటికల శివ భాగ్య రావు లక్ష్యం. వికేంద్రీకరణ పద్ధతి ద్వారా ప్రజాపాలన దిన పత్రిక ను మండలానికో మీడియా అధిపతిని చేయాలనే ఆలోచనే ఆయనకు బహుజనుల పట్ల ఉన్న తపనకు నిలువెత్తు నిదర్శనం అన్నారు . అంబేద్కర్ ఆశయాలతో ముందుకు వెళుతున్న ప్రజాపాలన దినపత్రికను అందరూ ఆదరించి అక్కున చేర్చుకుంటారని ఆశిస్తున్నామని అన్నారు .

**క్రాంతికుమార్ మాట్లాడుతూ**

సోషల్ మీడియాలో ఫేస్ బుక్ , యూ ట్యూబ్ లలో స్నేహ చాలా యాక్టివ్ గా ఉందన్నారు . ఈ మాధ్యమాల ద్వారా స్నేహ సంస్థల ప్రతినిధులను సంప్రదించవచ్చు అన్నారు . నేటి సామాజిక పరిస్థితులకు తగ్గ వీడియో లను ఆర్టికల్ లను ఈ మాధ్యమాలలో వీక్షించొచ్చు అన్నారు ఈ కార్యక్రమంలో పలువురు బహుజన నాయకులను , బహుజన ఉ ద్యోగులను , స్నేహ సంస్థల సిబ్బందిని ఘనంగా సన్మానించారు . మాస్టర్ కీ చానల్ , స్నేహ ఛానల్ డైరెక్టర్ లు ,సిబ్బంది , ప్రజాపాలన పత్రికా సిబ్బంది, పలువురు బహుజన నాయకులు పాల్గొన్నారు .





# పొన్కల్ వాగులో ఇసుక తోడేస్తున్నారు..

- మామూలుగా చూస్తున్న రెవెన్యూ, అటవీ అదికారులు
- ఉన్నతాధికారులు దృష్టి పెట్టాలంటున్న స్థానికులు

" అటవిశాఖ మొద్దు నిద్ర పోతుందా , రెవెన్యూ అధికారులు మామూలు గా తీసుకుంటున్నారా...? కనీసం పోలీసులైనా పట్టుకుని అక్రమ ఇసుక రవాణను అడ్డు చేయలేరా..? అంటూ జన్నారం మండలంలోని పోన్కల్ గ్రామాస్తులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం పోన్కల్ వాగులో నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణా ను అడ్డుకోవాలని కోరుతున్నారు."



జన్నారం రూరల్, డిసెంబర్ 22, ప్రజపాలన : కవ్వాల్ వణ్యప్రాణుల సంరక్షణ కెంద్రం లోని జన్నారం అటవిడివిజన్ లోగల జన్నారం అటవి రెంజి పరిదిలోని స్థానిక పోలీసులు స్టేషన్ సమీపంలో ని పోన్కల్ వాగునుండి ప్రతిరోజూ ట్రాక్టర్ ల ద్వారా ఇసుక తరలిస్తున్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ కు కూత వేటు దూరంలోనే ట్రక్టర్ లలో ఇసుక నింపుకుని బహిరంగంగా ప్రదాన దారిగుండా మండల కేంద్రం లో తరలిస్తుంటే అదికారులు చూసి చూడ నట్లు వ్యవహారిస్తు న్నారని స్తానికులు మండిపడుతున్నారు. పూర్తిగా అటవి ప్రాంతంలో వెళ్లి మరి ఇసుక తోడెస్తు న్నారట. అటవి ప్రాంతంలో చిన్న గులక రాయి సైతం తరలించటానికి వీలులేదని ఒకదిక్కు అటవిశాఖ అదికారులు చెపు తూనే ఈ ఇసుకా సురులకు సహాకరిం చడం పై స్థనికులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### మూగ జీవాలకు ఇబ్బంది

అటవి జంతు సంరక్షణ కేంద్రం లోని అటవి వాగులలో ఇసుక తీసి తరలించడంవలన బూగర్బజలాలు అడుగంటి పోయి వేసవిలో వాగుల్లో నీటి చుక్కకూడా కానరావడం లేదు. దీంతో త్రగు నీటికోసం మూగజంతువులు అల్లాడిపోయి గ్రామాల బాట పదు తున్నాయి. జన వాసాల్లోకి మూగ జంతువులు రావడంతో వేటగాళ్ళు వల పన్ని గుట్టుచప్పుడు కాకుడా వేటాడు తున్నారు. దీంతో వణ్యప్రాణుల బలైపోతున్నాయి. ఐతే మండలంలోని వాగులు అనుకుని ఉన్న దాదాపుగా అన్ని గ్రామాల్లో ఇసుక దందా జరుగుతున్న ట్లు సమాచారం. ఇప్పటి కైనా రెవెన్యూశాఖ, అటవీ శాఖ, పోలీసు అదికారులు తక్షణమే స్పందించి ఇసుక రవాణా ను అడ్డుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

### చర్యలు తీసుకుంటాం: తాహాసిల్దార్

ఇంతవరకు మా దృష్టికి రాలేదు. అక్రమంగా ఇసుక తరలించడం పై చర్యలు తీసుకుంటాము. మా సిబ్బంది ని అప్రమత్తం చేసి ప్రత్యేక దృష్టి సారిస్తాం. స్థానిక ప్రజలు ఎప్పటికప్పుడు సమాచారం ఇచ్చ సహాకరించాలని తాహాసిల్దార్ పుష్పలత తెలిపారు.

### మా దృష్టికి రాలేదు: ఎస్డిఓ

వాగులనుండి , అటవి ప్రాంతాల్లో నుడి ఇసుక దొంగచాటుగా తీసుకుని రవాణా చేయడం చట్టవ్యతి రేకమైన చర్యలు. కేసులు నమోదు చేస్తాం. ఎంతటివారైనా విడిచి పెట్టెది లేదు. ఇప్పటి వరకు తన దృష్టికి రాలేదని, తమ సిబ్బంది తో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అక్రమ ఇసుక దందాను అదుపు చెస్తాను అని జన్నారం ఎస్ డిఒ మాదవరావు తెలిపారు.

## ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి :జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి , డిసెంబర్ 22 ప్రజాపాలన : జిల్లాలో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. ట్రైకార్ పథకంలో భాగంగా గిరిజన సంక్షేమశాఖ ద్వారా జిల్లాలోని బిరియాని మండలం గ్రామపంచాయతీ పరిధిలో గల ఖైరి గూడ గ్రామానికి చెందిన సంద్రం శేకు కు సబ్సిడీ వాహనం అంద జేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ మొత్తాలను సద్వినియోగం చేసుకొని గిరిజ నులు ఆర్థికంగా ఎదగాలన్నారు. ట్రైకార్ పథకం కింద రూ 635748, విలువగల వాహ నానికి రూ298000సబ్సిడీ ఇచ్చినట్లు,రూ 27000 బ్యాంకు లోను పోను మిగతా మొత్తా న్ని లబ్ధిదారులు చెల్లించడం జరిగిందని, 2017-18 కి సంబంధించిన రుణాల పంపిణీలో భాగంగా దీనిని అందజేస్తున్నట్లు గిరిజన సంక్షేమ శాఖ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మన్నెమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మిల్లు నిర్వహణలో లోపాలు లేకుండా చూడాలి: జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి డిసెంబర్ 22 ప్రజాపాలన : పేపర్ మిల్లు నిర్వహణ లోపాలు లేకుండా చూడాలని, ఎవరికి ఇబ్బందులు కలగకుండా నిర్వహణ ఉండాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో రవాణాశాఖ అధికారులు, లారీ ఓనర్స్ అసోసియేషన్ నిర్వహకులతోసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిర్వహణ కొంత లోపాలతో నడుస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందన్నారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు అనధికారికంగా రూ 500 డ్రైవర్ల దగ్గర నుండి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తెలిసింద న్నారు. అన్ని లారీలకు తప్పనిసరిగా రసీదులు అందించారని తెలిపారు. లారీ అసోసియేషన్ సభ్యులు తప్పనిసరిగా కంపెనీకి సహకరించాలని కోరారు. లారీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ స్థానిక లారీలకు కాంట్రాక్ట్ ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. ట్రాన్స్ పోర్ట్ ను నియంత్రించాలని, కంపెనీకి లాభాలు వచ్చే విధంగా నిర్ణయాలు ఉంటా యని దీనికి స్థానికంగా ప్రతి ఒక్కరూ సహక రించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం,రవాణా శాఖ అధికారి లక్ష్మి, కంపెనీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీనివాస రామానుజం జయంతి వేడుక



బోనకల్, డిసెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి:జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని మండలం లో గల స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శ్రీనివాస రామానుజం 134 వ జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది. దీనికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి నళిని శ్రీ , గణిత అధ్యాపకులు ఏ.యు. ఎమ్ కృష్ణ లను విద్యార్థులు శాలువాలతో సత్కరించారు . ఈ సందర్భంగా వారు శ్రీనివాస రామానుజం గొప్పతనం గురించి స్మరించుకున్నారు ఆయన గణిత శాస్త్రంలో చేసిన ఆవిష్కరణలు చాలా గొప్పవని విద్యార్థులను ఉద్దేశించి సన్మాన గ్రహీతలు కొనియాడారు. కళాశాల సిబ్బంది , విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంలోనే ఇటీవల ప్రకటించిన ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానం జరిగింది. ఈ బహుమతులను కళాశాల లైబ్రేరియన్ శ్రీ ప్రసాద్ బాబు స్పాన్సర్ చేశారు. ఈ సమావేశంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థులందరూ చక్కగా చదువుకుని అభివృద్ధి లోకి రావాలి అని ఆకాంక్షించారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల అందరికీ వారికి ఉపయోగపడే వాల్యుబుల్ బుక్స్ ను బహుమతులను అందించారు. విద్యార్థులను ఉద్దేశించి కళాశాల అధ్యాపకులు అందరు ప్రసంగిస్తూ ప్రతిరోజు కళాశాలకు వస్తూ, క్రమశిక్షణతో ఉంటూ, అంకితభావంతో చదువుకొని మంచి మార్కులు సాధించి మీ తల్లిదండ్రులకు కళాశాలకు పేరు తేవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బహుమతులను అందించిన ఎన్ ప్రసాద్ బాబు కు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ధన్యవాదాలు తెలియజేశారు.

## వీర శైవ లింగాయత్ లను ఓబిసి లో చేర్చాలి



హైదరాబాద్(ప్రజాపాలన ప్రతినిధి) : వీర శైవ లింగాయత్,లింగ బలిజ లను ఓబిసి లో చేర్చాలని జాతీయ బీసీ కమిషన్ వైస్ ఛైర్మన్ లోకేష్ కుమార్, ప్రజాపతి తల్లోజు ఆచారి ముందు జరిగిన హియరింగ్ లో వీర శైవ లింగాయత్,లింగ బలిజ సమన్వయ సమితి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో సమితి సభ్యులు మాట్లాడుతూ.... లింగాయత్ లు సామాజికంగా ,ఆర్థికంగా, అన్ని రంగాలలో వెనకబడి ఉన్నారని అన్నారు. తమను రాష్టంలో బీసీ లుగా గుర్తించినప్పటికి కేంద్రం లో ఓబీసీ లో చేర్చక పోవడం వల్ల విద్యా, ఉద్యోగలలో తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వీరశైవ లింగాయత్ లను ఓబీసీలో చేర్చేందుకు బీసీ కమిషన్ సిఫార్సు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగాయత్,లింగ బలిజ సమన్వయ సమితి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు , %దీబ్రీ% నాయకులు సంగప్ప జేనవాడే రాష్ట్ర అధ్యక్షులు అశోక్ ముస్తపురే, జనరల్ సెక్రటరీ సంకటాల సోమేశ్వర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బర్మని మల్లికార్జున్ , దొడ్డ సిద్దు, ప్రదీప్ చిన్ను తదితరులు పాల్గొన్నారు.

## రామంతాపూర్ పెద్ద చెరువు వరద ముంపునకు రూ10.34 కోట్లతో శాశ్వత పరిష్కారం



మేడిపల్లి, డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) : రామంతాపూర్ పెద్ద చెరువు వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారానికి 10.34 కోట్ల వ్యయంతో పనులు చేపట్టేందుకు ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి భూమి పూజా చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి మాట్లాడుతూ వరదనీటి సమస్యలకు శాశ్వత పరిష్కార చర్యలు చేపడుతున్నామన్నారు. రామంతాపూర్, హబ్సిగూడ పరిసర ప్రాంత ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటా, సమస్యలు లేకుండా చూస్తామని తెలిపారు. ప్రజలు వరద ముంపుకు గురి కాకుండా తగిన ప్రణాళికలు రూపొందించి పనులు చేపట్టామని తెలిపారు. భవిష్యత్తులో రవీంద్ర నగర్ ,లక్ష్మీ నగర్ ,సాయిచిత్ర నగర్ ప్రాంతాల వారికి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హబ్సిగూడ కార్పొరేటర్ చేతన హరీష్ , మాజీ కార్పొరేటర్ బ్తేతి స్వప్నా రెడ్డి, సీఈ వసంత, ఈఈ అశోక్ రెడ్డి, ఎల్బినగర్ జోన్ సిటీ ప్లానర్ ప్రసాద్ రావు , ఉప్పల్ మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ అరుణ కుమ్మారి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ ఈఈ నారాయణ, డిఈ పవన్, ఏఈ పృథ్వి , టౌన్ ప్లానింగ్ అధికారులు వెంకటరమణ, మౌనిక, టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ కానుకలు పంపిణీ



మేడిపల్లి, డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి) : క్రిస్మస్ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద క్రిస్టియన్ ప్రజలకు అందిస్తున్న క్రిస్మస్ కానుకలను బుధవారం నాడు పీర్జాదిగూడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని సెట్విన్ సెంటర్ ఆవరణలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ కానుకలు అందించే కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కార్మిక శాఖ మంత్రివర్యులు చామకూర మల్లారెడ్డి పాల్గొని వారి చేతులమీదుగా క్రిస్మస్ కానుకలను పేద క్రిస్టియన్ ప్రజలకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో క్రిస్మస్ పండుగకు కొత్త బట్టలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి కెసిఆర్ అన్ని కులాలు, మతాలను సమదృష్టితో చూస్తూ, గౌరవిస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రైస్తవ సోదరుల సంక్షేమానికి కృషి చేస్తుందని అన్నారు. ఎంతో పవిత్రంగా భావించే క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో, భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ క్రైస్తవ సోదర, సోదరీమణులందరికీ ముందస్తు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డి.జాన్ సాంసన్, మున్సిపల్ కమిషనర్ డా. పి.రామకృష్ణా రావు, కార్పొరేటర్లు కె.సుభాష్ నాయక్, బొడిగే స్వాతి, కొల్తూరు మహేష్, బచ్చ రాజు, వీరమల్ల సుమలత, మద్ది యుగేందర్ రెడ్డి, అమర్ సింగ్, పాశం శశిరేఖ, బండారి మంజుల, కుర్ర షాలిని, కౌడే పోచయ్య, భీంరెడ్డి నవీన్ రెడ్డి, ఎన్. మధుసూదన్ రెడ్డి, ఎంపల్ల అనంత్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, పప్పుల రాజేశ్వరి, కో ఆప్షన్ సభ్యులు, బొడిగే రాందాస్ గౌడ్, షేక్ ఇర్ఫాన్, పార్టీ నాయకులు పప్పుల అంజిరెడ్డి, బైటింటి ఈశ్వర్ రెడ్డి, యాసారం మహేష్, బొడిగే కృష్ణా గౌడ్, లేతాకుల రఘుపతి రెడ్డి, వీరమల్ల సత్యనారాయణ, తూముకుంట్ల శ్రీధర్ రెడ్డి, బండారి రవీందర్, బండి సతీష్ గౌడ్, కుర్ర శ్రీకాంత్ గౌడ్, అలువాల దేవేందర్ గౌడ్, చెరుకు పెంటయ్య గౌడ్, జావిద్ ఖాన్, మనోరంజన్ రెడ్డి, నిర్మల, రఘువర్ధన్ రెడ్డి, మహిళలు, మునిసిపల్ అధికారులు, పురప్రముఖులు, క్రిస్టియన్ సోదరీ సోదరులు, మత ప్రభోదకులు తదితరులు పాల్గొన్నారు.




మాస్టర్ కీ TV
(అంబేడ్కర్ TV)

జై భీం,

మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?

అయితే రండి, కదలి రండీ

బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేడ్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి

Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,

Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004

E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

# ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 23, డిసెంబరు 2021


## అందరికీ ఆరోగ్య హక్కు నేటి అవసరం

తీవ్ర రోగాలతో జబ్బున పడిన సమయంలో తరతరాలుగా...చిన్న పిల్లలు, భూమి లేని రైతులు, అసంఘటిత కార్మికులు, వలస కార్మికులు, కాలానుగుణంగా పని చేసే కార్మికులు తమ పరిమిత సంపాదన నుండే వైద్య ఖర్చులు భరించాల్సి వస్తోంది. దాంతో అప్పుల ఊబి లోకి, బానిసత్వం లోకి నెట్టబడుతున్నారు. ఉపాధి కల్పనా పథకాలు, వారి దరికి చేరడంలేదు. చేరినా, అవన్నీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి. 'ఆరోగ్య హక్కు'ను కల్పించినట్లయితే అలాంటి ఆరోగ్య సంరక్షణ అవసరమైన వారికి, సాధారణమైన, పారదర్శకమైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడానికి వీలువుతుంది. మానవునికి ఉన్న పరిమితమైన జ్ఞాపకశక్తి తరచుగా మన సమిష్టి బాధల నుండి ఉపశమనం పొందడానికి ఉపకరిస్తుంది. కానీ, బాధల నుండి నేర్చుకునే గుణపాఠాలు మరింత కీలకమైనవి. కరోనా వైరస్ మహమ్మారి కారణంగా, ప్రజలు వ్యక్తిగతంగా, సమిష్టిగా ఎదుర్కొంటున్న విషాదకరమైన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, ముందు చూపుతో అవసరమైన గుణపాఠాలను తీసుకోవడం మన నాయకత్వ నైతిక బాధ్యతగా వుండాలి. ఈ మహమ్మారి నుండి తీసుకోవాల్సిన ముఖ్యమైన గుణపాఠం ఒకటుంది. అదేమంటే 'అందరికీ ఆరోగ్య హక్కు' అవసరాన్ని గుర్తించడం. కరోనా మహమ్మారి మన ఆరోగ్య రక్షణ వ్యవస్థ లోని లోపాలను బహిర్గతం చేసింది. ఈ సమస్యను మనం నిర్లక్ష్యం చేయలేము. అదేవిధంగా గుణపాఠం నేర్చుకోకుండా వుండిపోలేము. ఆరోగ్యాన్ని ఒక ప్రాథమిక హక్కుగా ప్రకటించడం కోసం రాజ్యాంగంలో అవసరమైన మార్పులు చేయాలని ఈ ఏడాది జూన్‌లో భారత పార్లమెంటును కోరాను. పార్టీ విధానాలకు అతీతంగా, ఈ పిలుపుకు అనుకూలంగా మద్దతు లభించింది. ప్రస్తుతం ఈ అనకూలతను, మన దేశ ప్రజల కోసం, ఆచరణ లోకి తేవడానికి సమయం ఆసన్నమైంది. దీనివల్ల ప్రజలు గతంలో పడిన బాధలు మరెప్పుడూ పడకూడదు. భారత పౌరులకు రాజ్యాంగపరమైన ఆరోగ్య హక్కు అంటే ఏమిటి? అనే ప్రాథమికమైన ప్రశ్న ఎదురైంది. మూడు రకాల పౌరులను, దృష్టిలో ఉంచుకొని నేను వివరించడానికి ప్రయత్నిస్తాను. వారిలో రైతులు, అసంఘటిత కార్మికులు, స్త్రీలు, పిల్లలు ఉన్నారు. మనం జీవించడానికి గల ప్రాథమిక హక్కులను పరిరక్షించగలిగిన వారు రైతులు మాత్రమే. అయినా అత్యధిక శాతం రైతులు, వారి హక్కులు, సంక్షేమం, కుటుంబాల విషయానికి వచ్చినప్పుడు ఈనాటికీ వెనుకబడే ఉన్నారు. తీవ్ర రోగాలతో జబ్బున పడిన సమయంలో తరతరాలుగా...చిన్న పిల్లలు, భూమి లేని రైతులు, అసంఘటిత కార్మికులు, వలస కార్మికులు, కాలానుగుణంగా పని చేసే కార్మికులు తమ పరిమిత సంపాదన నుండే వైద్య ఖర్చులు భరించాల్సి వస్తోంది. దాంతో అప్పుల ఊబి లోకి, బానిసత్వం లోకి నెట్టబడుతున్నారు. ఉపాధి కల్పనా పథకాలు, వారి దరికి చేరడంలేదు. చేరినా, అవన్నీ కాగితాలకే పరిమితం అవుతున్నాయి. 'ఆరోగ్య హక్కు'ను కల్పించినట్లయితే అలాంటి ఆరోగ్య సంరక్షణ అవసరమైన వారికి, సాధారణమైన, పారదర్శకమైన, నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడానికి వీలువుతుంది. మన ఆరోగ్య వ్యవస్థలో ఉన్న లోపాలు, అసమానతల వల్ల, స్త్రీలు విపరీతమైన భారాన్ని భరించవలసి వస్తున్నది. వారి ఆరోగ్యం చుట్టూ అలముకొని ఉన్న నిషేధాలు, పరిమితులు, పితృస్వామిక నిబంధనల వల్ల, అధిక మించగల్గిన ఎన్నో ఇబ్బందుల నుండి కూడా బయట పడలేని స్థితిలో ఉన్నారు. దీనితో పాటు వారికి సమాజికంగా, ఆర్థికంగా ఉన్న సవాళ్లు... స్వేచ్ఛగా తమకు లభ్యమయ్యే పరిమితమైన సంరక్షణలు పొందడంలో కూడా అవరోధం అవుతున్నాయి. 'ఆరోగ్య హక్కు' అంటే అర్థం ఎప్పుడైనా, ఎక్కడైనా స్త్రీలకు అవసరమైనప్పుడు వైద్య సేవలు వారికి అందుబాటులో ఉండటమే. మన దేశంలో అత్యంత పేదలైన అట్టడుగు వర్గాలకు చెందిన, అధిక సంఖ్యాకులైన పిల్లలు పొలాల్లో, గనులలో, ఇటుక బట్టీలలో, కర్మాగారాలలో అత్యంత ప్రమాదకరమైన పరిస్థితులలో పని చేస్తూ పెరుగుతున్నారు. వారు ఒత్తిడితో కూడిన కుటుంబ ఆర్థిక అవసరాల రీత్యా, పాఠశాలల్లో నమోదు చేసుకోవడంగానీ, హాజరు కావడంగానీ జరగడంలేదు. తరచుగా వైద్య ఖర్చుల కోసం జేబులో నుండి డబ్బులు ఖర్చు చేయవలసి రావడం వల్ల కూడా ఈ పరిస్థితి నెలకొంటున్నది. మేము నిర్వహించే సంస్థ ద్వారా, అలాంటి బాల కార్మిక వ్యవస్థ నుండి, వెట్టి చాకిరీ నుండి, అక్రమ రవాణా నుండి లక్ష మంది పిల్లలను రక్షించాం. ఆ సమయంలో, ఈ పిల్లలు క్లిష్టమైన పనుల ప్రభావం వల్ల ప్రాథమికంగా, క్షయ, చర్మ వ్యాధులు, దృష్టి లోపం, పౌష్టికాహార లోపంతో పాటు, మానసిక ఆరోగ్య సమస్యలకు కూడా గురవుతున్నారు. ఈ పిల్లలకు బాల్యపు ప్రారంభ దశలో, అవసరమైన సంరక్షణలు నిరాకరించబడ్డాయి. దీనివలన ఈ సమస్యలను వారు జీవిత కాలం ఎదుర్కొనాల్సి వస్తున్నది. అదే ఆరోగ్య హక్కును కల్పించినట్లయితే...పిల్లలు దోపిడీకి గురయ్యే స్థాయి నుండి రక్షణతో కూడిన భవిష్యత్ వైపు మార్పు చెందడానికి వీలవుతుంది. రాజ్యాంగ పరమైన 'ఆరోగ్య హక్కు' మన ఆరోగ్యాన్ని మెరుగుపర్చడం తోపాటు, ప్రజల సంక్షేమానికి, సత్వర ఆర్థిక పురోభివృద్ధికి దోహదపడుతుంది. ప్రస్తుత పరిస్థితులలో, ఆరోగ్య సంరక్షణకు సంబంధించి ప్రభుత్వం పెడుతున్న ఏరకమైన పెట్టుబడులైనా, భారత ప్రజలలో భద్రతా భావాన్ని పెంచడంలో గానీ, వారు రక్షణ కవచంగా భావించడంలో గానీ విఫలమయ్యాయి. దీనితో పాటు ఇప్పటికే సంక్లిష్టంగా ఉన్న ఆరోగ్య సంరక్షణలను, అనైతిక పద్ధతులలో వినియోగించడం వల్ల, ప్రజలకు ఉపశమనం కలగకపోగా, మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆరోగ్యానికి రాజ్యాంగ పరమైన హక్కులు కల్పించినట్లయితే, ఆయుష్మాన్ భారత్ యొక్క లక్ష్యం బలపడుతుంది. రాజ్యాంగ పరమైన ఆరోగ్య హక్కు కారణంగా ఆర్థిక పరమైన రక్షణ లభిస్తుంది. కేటాయింపులు పెంచడం వల్ల ఒక వైపు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. కుటుంబ పొదుపు సాధ్యపడుతుంది. సుదూర భవిష్యత్తులో ఉద్వేగపూరితమైన, మానసికపరమైన, సామాజిక పరమైన రక్షణ విషయంలో ప్రజలపై చెప్పుకోదగ్గ ప్రభావాన్ని గమనించగలము. ప్రపంచం లోని, చిన్న, పెద్ద దేశాలు కూడా, మహమ్మారి నుండి కోలుకోవడానికి, విధాన నిర్ణయాలలో, పెట్టుబడుల విషయంలో, ముందు చూపుతో అనేక చర్యలు చేపడుతున్నాయి. భారత్ ఈ విషయంలో వెనుకబడరాదు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత నిర్బంధ విద్య నిస్సందేహంగా ఘనవైన వారసత్వాలలో ఒకటి. ప్రజా ప్రయోజనాల కోసం, వారికి మరింత మేలు జరగడం కోసం సమయానుకూలంగా నాయకుడు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. రాజ్యాంగ సవరణ ద్వారా దేశంలో 'ఆరోగ్య హక్కు'ను ప్రవేశ పెట్టడం ఈ ప్రభుత్వానికి వారసత్వపు ఆస్థిగా ఉంటుంది.

# మన వ్యక్తిగత సమాచారంతో వ్యాపారం



వ్యక్తుల సమాచారం గోప్యంగా ఉంచుకునే హక్కు ప్రాథమిక హక్కు అని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. ఏ పౌరుని వ్యక్తిగత డేటానైనా తెలుసుకోవాలంటే అందుకు చట్టపరమైన ముందస్తు అనుమతి తప్పనిసరి అని కూడా సుప్రీం కోర్టు చెప్పింది. కాని మోడీ ప్రభుత్వం పౌరుల వ్యక్తిగత డిజిటల్ గుర్తింపు (ఆధార్, పాన్ నెంబర్ వంటివి) తప్పనిసరిగా అనుసంధానం చేస్తేనే వివిధ ప్రభుత్వ సేవలు గాని, ప్రభుత్వ రంగ సంస్థల సేవలు కాని అందుతాయని షరతులు విధించింది. ఆ విధంగా పౌరుల నుండి సేకరించిన వ్యక్తిగత సమాచారాన్ని ప్రైవేటు వ్యాపారులకు అందజేసి తద్వారా వాళ్ళ వ్యాపారాన్ని విస్తరించుకోడానికి తోడ్పడుతోంది. గతంలో ఎన్నడూ లేనంతగా నేడు సంబంధాలు పెరిగి మనుషులు దగ్గరౌతున్నారు. ప్రపంచ జనాభాలో 60 శాతం ఇంటర్నెట్‌తో కనెక్ట్ అయివున్నారు. స్మార్ట్‌ఫోన్లు చౌకగా లభించడం, నెట్‌వర్క్ ఉన్న ప్రాంతాల విస్తీర్ణం పెరగడంతో మన దేశంలో 70 శాతం ఇంటర్నెట్‌తో కనెక్ట్ అయివున్నారు. మనలో చాలామంది ఇంటర్నెట్ తో కనెక్ట్ అయివున్నాం అనుకుంటున్నా, నిజానికి ఎక్కువమంది కనెక్ట్ అయివున్నది గూగుల్ తో గాని ఫేస్‌బుక్ తో గాని మాత్రమే. ఈ రెండు డిజిటల్ సంస్థలే గుత్తాధిపత్యం చలాయిస్తున్నాయి. తన స్వంత ఇంటర్నెట్ తో మన దేశంలో ప్రజలందరినీ అనుసంధానం చేసి పట్టుబిగించాలని ఫేస్‌బుక్ 'ఫ్రీ బేసిక్స్' అనే ఒక మరుగుజ్జు నెట్‌వర్క్‌ను మనకి అంటగట్టడానికి ప్రయత్నించింది. ఐతే, ప్రజల సమిష్టి ప్రతిఘటనతో వెనక్కి తగ్గక తప్పలేదు. ఐతే వేరే 65 దేశాలలో ఫేస్‌బుక్ తన ఫ్రీ బేసిక్స్‌ను ప్రవేశపెట్టడంలో జయప్రదం కాగలిగింది. ఇది విచారకరం. ఆ నెట్‌వర్క్‌ను ఉపయోగించేవారంతా ఫేస్‌బుక్ అంటేనే ఇంటర్నెట్ అనే భ్రమలో ఉన్నారు. వాడకందారులను ఆకట్టుకుని వారికి సంబంధించిన సమాచారాన్ని సేకరించడంలో గూగుల్ కి, ఫేస్‌బుక్‌కి ఉన్న సామర్థ్యం వల్లనే ఆ రెండు సంస్థలూ వాణిజ్య ప్రకటనల ప్రపంచంలో ఆధిపత్యాన్ని కలిగివున్నాయి. టి.వి, ప్రింట్, రేడియో మాధ్యమాలన్నీ కలుపుకున్నా రానంత యాడ్ ఆదాయం ఒక్క డిజిటల్ రంగమే సంపాదించగలుగుతోంది. ఇందులో గూగుల్, ఫేస్‌బుక్-ఈ రెండే గుత్తాధిపత్యం కలిగివున్నాయి. యాడ్ ఆదాయం మీద ఆధారపడి నడిచే తక్కిన మీడియా ప్రపంచానికి ఇది ప్రమాదకరంగా తయారైంది. అందుకే అమెరికాలో, బ్రిటన్‌లో, యూరోపియన్ యూనియన్ దేశాల్లో గూగుల్, ఫేస్‌బుక్‌ల గుత్తాధిపత్యాన్ని బద్దలుచేసేలా నియంత్రణ, చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. ఐతే భారతదేశంలో మాత్రం మోడీ ప్రభుత్వం ఈ రెండు సంస్థల ఆధిపత్యాన్ని ఎదిరించడానికి సుముఖంగా లేదు. ఈ మధ్య సోఫీ జాంగ్, ఫ్రాన్సెస్ హాజెన్ అనే ఫేస్‌బుక్ మాజీ ఉద్యోగులు ఈ రెండు గుత్త సంస్థలూ మనదేశంలో పాలక పార్టీల కొమ్ము కాస్తూ మైనారిటీలకు, ఇతరులకు వ్యతిరేకంగా ప్రమాదకరమైన విద్వేషపూరిత ప్రచారాన్ని సాగించిన వైనాలను బహిర్గతం చేశారు. మన ప్రభుత్వం అమెరికాతో అంటకాగే విధానం పాటిస్తున్నందు వల్లను, ఈ సంస్థలు తమకు అనుకూలంగా పోషిస్తున్న పాత్ర వలన కూడా మోడీ వాటి పట్ల మెతకగా, సానుకూలంగా వ్యవహరిస్తున్నారు. దీనితోబాటు, ప్రభుత్వం దేశ పౌరుల నుండి సేకరించిన వ్యక్తిగత డేటాను వ్యాపార ప్రయోజనాల కోసం వినియోగించడానికి దోహదం చేసే వ్యవస్థలను రూపొందించడానికి పూనుకుంటోంది. దేశ పౌరులకు సంబంధించిన సమాచారం ప్రభుత్వం సేకరిస్తుంది (జనాభా లెక్కల సేకరణ వంటి చర్యల ద్వారా). ఆ సమాచారాన్ని ప్రభుత్వానికి తెలియజేయడం పౌరులుగా మన బాధ్యత. దానితోబాటు సంక్షేమ పథకాలను అమలు చేయడానికి గాను కొంత సమాచారాన్ని ప్రభుత్వం సేకరిస్తుంది. ఈ సమాచారాన్ని వ్యాపార ప్రయోజనాల కోసం వాడుకోవడానికి వీలు కల్పించేలా ప్రభుత్వం డేటా రక్షణ చట్టాన్ని రూపొందించింది. వ్యక్తుల సమాచారం గోప్యంగా ఉంచుకునే హక్కు ప్రాథమిక హక్కు అని సుప్రీం కోర్టు తీర్పు చెప్పింది. ఏ పౌరుని వ్యక్తిగత డేటానైనా తెలుసుకోవాలంటే అందుకు చట్టపరమైన ముందస్తు అనుమతి తప్పనిసరి అని కూడా సుప్రీం కోర్టు చెప్పింది. కాని మోడీ ప్రభుత్వం పౌరుల వ్యక్తిగత డిజిటల్ గుర్తింపు (ఆధార్, పాన్ నెంబర్ వంటివి) తప్పనిసరిగా అనుసంధానం చేస్తేనే వివిధ ప్రభుత్వ సేవలు గాని, ప్రభుత్వ రంగ సంస్థల సేవలు కాని అందుతాయని షరతులు విధించింది. ఆ విధంగా పౌరుల నుండి సేకరించిన వ్యక్తిగత సమాచారాన్ని ప్రైవేటు వ్యాపారులకు అందజేసి తద్వారా వాళ్ళ వ్యాపారాన్ని విస్తరించుకోడానికి తోడ్పడుతోంది. ఇప్పటికే టెలికాం కంపెనీల, బ్యాంకుల సేవలు పొందాలంటే ఆధార్ ఏవిధంగా తప్పనిసరి అయిపోయిందో మనం చూస్తున్నాం. ఆ సమాచారం బడా వ్యాపార సంస్థలకు అందుబాటులోకి వచ్చింది. ప్రయాణాలకు ఆరోగ్యసేతు యాప్‌ను, హెల్త్ ఐ.డి ని తప్పనిసరి చేశారు. ఆ విధంగా వచ్చే సమాచారాన్ని ఇన్సూరెన్స్ సంస్థలు, కార్పొరేట్ వైద్య సంస్థలు తమ వ్యాపారం కోసం వినియోగించుకోగలుగుతాయి. వ్యాక్సినేషన్ కోసం మనం గనుక 'కో-విన్' యాప్ ను వాడివున్నట్టయితే మన ఆమోదంతో నిమిత్తం లేకుండానే మనకొక హెల్త్ ఐ.డి కేటాయించి వుంటారు. ఇప్పటికే దాని ద్వారా మన సమాచారం ఇన్సూరెన్స్ కంపెనీలకు, కార్పొరేట్ ఆస్పత్రులకు చేరిపోయి వుంటుంది. ఆధార్ కార్డు ఇవ్వడం కోసం మనవద్దనుండి ఏవిధంగా సమాచారం సేకరించారో, అదే విధంగా ఇతర సందర్భాలలోనూ సేకరిస్తూ దానిని ప్రైవేటు సంస్థలకు ప్రభుత్వం అందజేస్తోంది. ఉదాహరణకు, ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలు మన అనుమతి లేకుండానే మన ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి దాని ఆధారంగా మనకు ఇన్సూరెన్స్ డబ్బుల్ని ఎగనామం పెట్టొచ్చు. అలా ఎగ్గొట్టడానికి ఆ ఇన్సూరెన్స్ పాలసీలో రాసివున్న (మనకు అర్థంకాని, లేదా మనకు ముందుగా వివరించని) నిబంధనలను సాకుగా చూపుతారు. మన ఆరోగ్య పరిస్థితిని కారణంగా చూపించి మన ఉద్యోగాలకు యజమాని ఎసరు పెట్టవచ్చు. ఈ విధమైన వ్యాపార ప్రయోజనాలకు మన డేటాను వాడుకోడాన్ని చట్టబద్ధం చేయడమే గాక ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే నేర పరిశోధనా సంస్థలు కూడా మన వ్యక్తిగత సమాచారాన్ని మనకు తెలియకుండా ఉపయోగించుకోడానికి వీలు కల్పిస్తోంది మోడీ ప్రభుత్వం రూపొందించిన డేటా బిల్లు. అత్యయిక పరిస్థితి విధించిన కాలంలో 'మీసా' చట్టం అమలులో ఉండేది. ఆ చట్టం కింద నిర్బంధించబడినవారి ఉనికిని తెలియజేయాలని కోర్టుల్లో హెబియస్ కార్పస్ పిటిషన్లు దాఖలు చేశారు. వాటికి వ్యతిరేకంగా వాదిస్తూ నిరేన్ డే అనే ప్రభుత్వ లాయరు అత్యయిక పరిస్థితుల్లో పౌరులకు జీవించే హక్కు ఉండదని చెప్పారు. ఇప్పుడు ఆ విషయం గుర్తుకొస్తోంది. పౌరులకు వ్యక్తిగత గోప్యత హక్కు ఉంటుంది కాని ప్రభుత్వ పరిశోధనా సంస్థల నుండి సమాచారాన్ని గోప్యంగా ఉంచే హక్కు ఉండదన్నమాట. మన డేటాను ఏవిధంగా దుర్వినియోగం చేయవచ్చో తెలియజేసే ఒక ఉదాహరణ ఇది: సమాచార హక్కు ద్వారా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. జమ్ము, కాశ్మీర్ లోని కుల్గాం లో చీఫ్ మెడికల్ ఆఫీసర్ ఆరోగ్యసేతు లో తన వద్ద ఉన్న పౌరుల సమాచారాన్ని స్థానిక పోలీసులకు అందజేశాడు. ఆ పౌరులపై పోలీసుల నిఘా ముమ్మరం చేయడానికి ఆ సమాచారం తోడ్పడింది. ఈ విధంగా మనకు తెలియకుండా మన వ్యక్తిగత జీవితం మీద ఒక నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడానికి మనం ఇచ్చిన డేటానే వినియోగించడానికి ప్రభుత్వానికి అధికారం ఉందా ? ప్రస్తుతం ఉన్న డిజిటల్ నిఘా వ్యవస్థ పరిధిలోనే మనకు సంబంధించిన వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడానికి ప్రభుత్వ పరిశోధనా ఏజన్సీలకు అవకాశాలు ఉన్నాయి. సెంట్రల్ మానిటరింగ్ సిస్టమ్ ఫర్ టెలికాం సర్వైలెన్స్, ఇంటర్నెట్ నిఘా కోసం 'నెట్రా', జాతీయ నిఘా సమాచార వ్యవస్థ గ్రిడ్ (నాట్‌గ్రిడ్), నేషనల్ గ్రిడ్ ఆఫ్ సర్వైలెన్స్ డేటా బేసెస్ అండ్ ఇంటిగ్రేటెడ్ క్రిమినల్ జస్టిస్ సిస్టమ్ (ఐసిజెఎస్) - ఇందులో డిఎన్ ఎ, ఫేషియల్ రికగ్నిషన్, బయోమెట్రిక్స్, పుట్టుమచ్చలు, తదితర వ్యక్తిగత గుర్తులు కూడా ఉన్నాయి. ఇవన్నీ చట్టపరంగానే మన అనుమతి లేకుండా మన వ్యక్తిగత సమాచారాన్ని ఉపయోగించవచ్చు. ఇజ్రాయిల్ దేశపు నిఘా వ్యవస్థ ఎన్ఎస్‌వో సైనికావసరాల నిమిత్తం ఉపయోగించే గూఢచర్యపు సాధనాలను రూపొందించింది. దానిని మన ప్రభుత్వం ఉపయోగించి వాటి ద్వారా చట్టవిరుద్ధంగా మన మొబైల్ ఫోన్లను హ్యాక్ చేస్తోంది. పాత్రికేయులు, ప్రజా జీవితంలో ప్రముఖులు, ప్రతిపక్ష నేతలు, ఆఖరుకు న్యాయమూర్తులను సైతం విడిచిపెట్టడం లేదు. ఈ విధంగా హ్యాక్ అయిన ఫోన్ నంబర్ల వివరాలను ఒక హెబియస్ కార్పస్ పిటిషన్ విచారించే సందర్భంలో సుప్రీం కోర్టుకు నివేదించడం జరిగింది కూడా. ఐతే అందుకు సంబంధించి ఏ వివరాలనూ సుప్రీం కోర్టుకు తెలియజేయడానికి ప్రభుత్వం నిరాకరించింది. అలా నిరాకరించడం ద్వారా నిఘా సంస్థలు పౌరుల వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగిస్తున్నాయని ప్రభుత్వమే అంగీకరించినట్లైంది. గతంలో నిరేన్ డే ప్రకటించిన వైఖరినే ఇప్పుడు మోడీ ప్రభుత్వం తీసుకుంది. ఉద్యోగుల కార్యకలాపాలను మానిటర్ చేసే యాప్‌లను ఆ ఉద్యోగుల ఫోన్లలో ఇన్‌స్టాల్ చేయాలని ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. హర్యానాలో అంగన్వాడీ ఉద్యోగులు ఎప్పుడు ఎక్కడెక్కడ ఉంటారో సూచించే యాప్ ను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని అక్కడి ప్రభుత్వం ఆదేశించింది. పాంచ్‌కులా లో మునిసిపల్ వర్కర్ల ఫోన్లలో డౌన్‌లోడ్ చేసుకోవలసిన యాప్ వారి కదలికలనే గాక వారి మాటలను సైతం రికార్డు చేస్తుంది. ఇవన్నీ ఆ కార్మికుల, ఉద్యోగుల వ్యక్తిగత గోప్యతకు భంగకరమే. ఆ విధంగా ప్రభుత్వ సంస్థలు వ్యక్తిగత గోప్యతకు భంగం కలిగించేలా వ్యవహరించే అధికారాన్ని ఇవ్వడం ద్వారా మోడీ ప్రభుత్వం కార్మికుల గోప్యతకు భంగం కలిగించడమే గాక వారి భద్రతకు సైతం ముప్పు తెచ్చిపెడుతున్నది. పుత్తుస్వామి కేసులో సుప్రీం కోర్టు వ్యక్తిగత గోప్యత పౌరుల ప్రాథమిక హక్కు అని తీర్పునిచ్చింది. ప్రభుత్వం అతిగా వ్యవహరించి వ్యక్తుల గోప్యతకు భంగం కలిగించకుండా ఏవిధంగా చట్టబద్ధంగా కట్టడి చేయాలో శ్రీకృష్ణ కమిటీ నివేదిక విశదం చేసింది. అంతేగాక వ్యక్తుల డేటా పొందిన ప్రైవేటు సంస్థలు ఆ డేటాను ఏయే పరిమితులకు లోబడి ఉపయోగించాలో ఆ పరిధులను కూడా ఆ కమిషన్ రూపొందించింది. 2019లో ప్రభుత్వం వ్యక్తిగత సమాచార గోప్యత పరిరక్షణ బిల్లును తెచ్చింది. ఇప్పుడు అది జాయింట్ పార్లమెంటరీ కమిటీ ముందు తుది రూపు తీసుకుంటోంది. ఈ బిల్లు పౌరుల వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా పరిరక్షించే విషయంలో మాత్రం ఘోరంగా విఫలమైంది. ఆ సమాచారాన్ని ప్రభుత్వ నిఘా ఏజన్సీలు గాని, ప్రైవేటు సంస్థలు, వ్యక్తులు గాని దుర్వినియోగం చేయడాన్ని కూడా ఈ బిల్లు నిరోధించలేదు. జస్టిస్ శ్రీకృష్ణ తో సహా పలువురు న్యాయ నిపుణులు ఈ బిల్లులో ప్రభుత్వానికి కల్పించిన విస్తృత అధికారాలను తప్పు పడుతున్నారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీలోని సభ్యులు సైతం ఈ విషయంలో తమ వ్యతిరేకతను ప్రకటించారు. ఇటువంటి అడ్డూ, ఆపూ లేని అధికారాలను కల్పించడం వలన పౌరుల వ్యక్తిగత సమాచారగోప్యత అపహాస్యం పాలౌతుంది. ప్రభుత్వ సంస్థల నిఘా తీరుతెన్నులను న్యాయ వ్యవస్థ ద్వారా కాని, పార్లమెంటు ద్వారా కాని సమీక్షించే ఏర్పాటు ఏదీ ఈ బిల్లులో ప్రతిపాదించలేదు. తాము ప్రతిపాదించిన నిబంధనలను వేటినీ ఈ బిల్లు పరిగణనలోకి తీసుకోలేదని జస్టిస్ శ్రీకృష్ణ ప్రకటించారు. ఈ బిల్లు గనుక ఆమోదం పొందితే మన రాజ్యం ఒక నియంతృత్వ రాజ్యంగా దిగజారుతుందని ఆయన ప్రకటించారు. జాయింట్ పార్లమెంటరీ కమిటీ లోని ప్రతిపక్ష సభ్యులు ఇప్పటికే ఈ బిల్లులోని ప్రతికూల అంశాలపై తమ అభ్యంతరాలను వెల్లడి చేశారు. ఇక అభ్యంతర పెట్టవలసినది ఈ దేశంలో ఉన్న ప్రజాస్వామిక వాదులే. ఒక నిఘా రాజ్యాన్ని ఏర్పాటు చేసి మన వ్యక్తిగత గోప్యతకు ఎసరు పెడుతున్న ఈ బిల్లును ప్రతిఘటించడానికి అధిక సంఖ్యలో ప్రజాస్వామిక శక్తులన్నీ కదలాలి.


## అభావం

మిద్దె పైన గులాబి మొక్క.
చిన్న మొలక నుంచి
చిగురాకులేసి ఎదిగింది
లేలేత మొగ్గలేసింది
పరిమళాల పూలు పూసింది
విరిసిన గులాబీలు వాడిపోయినట్టే
ఉన్నట్టుండి పత్రాలూ పండిపోయాయి!
చెట్టు ఆకులన్నీ రాల్చుకుంది
చివరకు మోడై మిగిలింది
ముచ్చటైన రెమ్మల్ని
విచ్చుకున్న సుమాల్ని
నిక్షిప్తం చేసుకున్న కెమెరా కన్ను
దిగులుతో ముడుచుకుపోయింది!
కొన్ని రాత్రుళ్లు గడిచాక ఓ సూర్యోదయం
ఎండిన కొమ్మపై చిరునవ్వులొలికిస్తూ
ఎర్రెర్రని లేచివుళ్లు!
ఆపైన ముద్దులొలికే పసిమొగ్గలు
ఎదగటానికి తనకు తాను
ఎంతగా గాయం చేసుకుంది?
ఎన్నెన్ని వదిలించుకుంది!
అప్పుడే అనిపించింది
పనికిరాని పాతను పాతరేసి
మళ్లీ కొత్తగా పుట్టాలని!

..ల

## మాట్లాడు

మాట్లాడు, నీ మాటలింకా నీవే
నీ పెదాలింకా స్వేచ్ఛగానే ఉన్నాయి
నిటారుగా నిలబడ్డ దేహమింకా నీదే
నువ్వింకా సజీవంగానే ఉన్నావు.
చూడుజి
కొలిమిలో మంటలు ఎగసి పడుతున్నాయి
ఇనుము ఎర్రెర్రగా కరుగుతున్నది
తాళాలు తెగిపడుతున్నాయి
సంకెళ్లు విరిగిపోతున్నాయి
విను.
ఇప్పటికింకా సమయం మించి పోలేదు
మాట్లాడుజి



శరీరమూ నాలుకా పడిపోకముందే
మాట్లాడుజి
నిజం ఇంకా నిలిచి ఉన్నది
మాట్లాడుజి
మాట్లాడవలసిందంతా మాట్లాడు.

# ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలి

## రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శశాంక్ గోయల్




వికారాబాద్ బ్యూరో 22 డిసెంబర్ ప్రజాపాలన : స్పెషల్ సమ్మరీ రివిజన్ - 2022 లో బాగంగా వచ్చిన దరఖాస్తులలో పెండింగ్ ఉన్నవాటిని పరిశీలించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి డాక్టర్ శశాంక్ గోయల్ తెలిపారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శశాంక్ గోయల్ అన్ని జిల్లాల కలెక్టర్లతో ఓటర్ నమోదు కార్యక్రమం పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా శశాంక్ గోయల్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకునే విధంగా స్వీప్ యాక్టివిటీలు నిర్వహించాలని తెలిపారు. ఓటర్ల జాబితాను గరుడ యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను డిస్పోస్ చేసి, తుది ఓటర్ జాబితాను ప్రచురించాలని అన్నారు. జనవరి 5 నాడు అన్ని గ్రామాలలో తుది ఓటర్ జాబితాను ప్రచురించాలని అధికారులకు ఆదేశించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ గా తమ పేర్లు నమోదు చేసుకోవాలని, అర్హులైన వారందరి పేర్లను ఫారం-6 ద్వారా కొత్త ఓటర్లుగా నమోదు చేసే ప్రక్రియను నిరంతరంగా కొనసాగించాలని సూచించారు. ఓటరు జాబితాలో తప్పులు లేకుండా ఉండేందుకు వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ రూపొందించిన గరుడ యాప్ వినియోగంపై ప్రజల్లో విస్తృత ప్రచారం చేసి , యాప్ వినియోగం పై వారికి పూర్తి అవగాహన కల్పించాలని అన్నారు. గరుడ యాప్ వినియోగంపై బూత్ స్థాయి అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ప్రతినెల కొత్తగా వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు బి.ఎల్.ఓ ల ద్వారా పరిశీలించి , ఆన్లైన్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలోని ఈ.వి.ఎం. లను కొత్త గోడౌన్ లకు తరలించాలని, ఈవీఎం గోదాములను ప్రతి నెల తనిఖీ చేయాలని అన్నారు. ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునే విధంగా విస్తృత ప్రచారం చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మోతిలాల్, ఎలక్షన్ సెక్షన్ తహసీల్దార్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్ లో ఘనంగా నిర్వహించిన మ్యాథమెటిక్స్ డే



మధిర డిసెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి మధిర మున్సిపాలిటీ పరిధిలో మధిర నారాయణ స్కూల్ లో ఘనంగా మ్యాథమెటిక్స్ డే నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు మ్యాథమెటిక్స్ సంబంధించిన అనేక ఎక్స్పెరిమెంట్స్ ప్రదర్శించినారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ పాల్గొని శాస్త్ర సాంకేతిక రంగాలలో మ్యాథమెటిక్స్ ఉపయోగం గురించి విద్యార్థులకు తెలియపరిచారు ఈ సందర్భంగా మ్యాథమెటిక్స్ టీచర్స్ ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామన్ మరియు స్కూల్ అధ్యాపకులు పాల్గొన్నారు అనంతరం మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్ట్ విజేతలకు బహుమతులు అందజేశారు.

## కులాంతర వివాహం చేసుకున్న వధూవరులకు చెక్కుల అందజేత: ఎమ్మెల్యే డా. సంజయ్



జగిత్యాల, డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కులాంతర వివాహం చేసుకున్న ఆరుగురు వధూవరులకు ప్రభుత్వ ప్రోత్సాహక చెక్కుల ఒక్కొక్కరికి 2.50 లక్షల చొప్పున 14 లక్షల రూపాయల విలువగల చెక్కులను ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అందజేసినారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇది ఒక గొప్ప కార్యక్రమం అని, దళితులను ఇతర కులాల వారు వివాహం చేసుకున్నప్పుడు ఈ ప్రోతహకం వర్తిస్తుందని, తద్వారా వారి కాళ్లపై వారు నిలదొక్కుకోవడానికి ఉపయోగపడుతుందని అన్నారు. దళితుల అభివృద్ధికి ఫర్టిలైజర్ షాపులలో, మందుల షాపులలో, వైన్స్ లలో రిజర్వేషన్ కల్పించి వారు ఆర్థికంగా ఎదగడానికి ప్రదంగా బ్రతకడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని, ప్రతిపక్షాల చేయకపోగా దళిత బందును అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ.శ్రావణి ప్రవీణ్ , వైస్ ఛైర్మన్ గోలి శ్రీనివాస్, ఎస్సి వెల్ఫేర్ అఫిషర్ రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం ఆర్డీవో కార్యాలయానికి భూమి పూజ చేసిన కలెక్టర్ అమహై కుమార్



ఇబ్రహీంపట్నం డిసెంబర్ 22ప్రజాపాలన ప్రతినిధి :నూతనంగా నిర్మించబోయే రాజస్వ మండల కార్యాలయ నిర్మాణానికి బుధవారం భూమిపూజకు ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ అమయ్ కుమార్, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి హాజరై పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం డివిజన్ నూతన రెవెన్యూ కార్యాలయానికి మరియు అబ్దుల్లాపూర్ మెట్ మండల రెవెన్యూ కార్యాలయానికి కలిపి 3.85 కోట్ల రూపాయలతో రామోజీ ఫౌండేషన్ వారు వెచ్చించి నిర్మించనున్నారని తెలిపారు. రామోజీ ఫౌండేషన్ వారి సేవలను కొనియాడుతున్నారని తెలిపారు. ఆర్డీవో కార్యాలయానికి స్థలం కేటాయించిన ఖానాపూర్ గ్రామస్తులకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రామోజీ ఫిలిం సిటీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి విజయశ్రీ ,ఆర్డీఓ వెంకటాచారి , మున్సిపల్ చైర్ పర్సన్ కప్పరి స్రవంతి చందు,వైస్ చైర్మన్ ఆకుల యాదగిరి, జెడ్పిటిసి భూపతి గళ్ళ మహిపాల్ , మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సత్తు వెంకట రమణారెడ్డి, ఎంపీపీ కృపేష్, వైస్ ఎంపీపీ మంచి రెడ్డి ప్రతాపరెడ్డి , పిఏసిఎస్ చైర్మన్ టేకుల సుదర్శన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## శ్రీ శ్రీ శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణానికి 50 వేలు చెక్కు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి అందజేత



ఇబ్రహీంపట్నం మండలం పరిధిలోని దండుమైలారం గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ శ్రీ శ్రీ లిమల్లికార్జున స్వామిలి ఆలయ నిర్మాణం కోసం తన సొంత నిధుల నుండి ఈ రోజు ఆలయ కమిటీ సభ్యులకు (50 వేల) రూపాయలు అందజేసిన ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెద్దగొల్ల ముత్తం యదయ్య,కందమొని లింగ స్వామి,రసాల సత్తయ్య,గుడేటి మల్లేష్,జెనిగే యదయ్య,గుడిటి కృష్ణ,గుడెటి ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టోకిగూడ విద్యుత్ ప్రమాద బాధితులను ఆదుకోవాలి



ఆసిఫాబాద్ జిల్లా పరిధి, డిసెంబర్ 22, ప్రజాపాలన: జిల్లాలోని వాంకిడి మండలంలో గల టోకి గూడ గ్రామములో విద్యుత్ ప్రమాద బాధితులను ఆదుకోవాలని సిపిఎం పార్టీ నాయకులు, బుధవారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాంకిడి మండలం టోకి గూడలో విద్యుత్ ప్రమాదం జరిగి నేటికి 20 రోజులు గడుస్తున్నా అటవీ విద్యుత్, వైద్య,ఐటీడీఏ, అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రమాద బాధితులను ఆదు కోవడంలో, భరోసా ఇవ్వడంలో విఫల మయ్యారన్నారు. అటవీ జంతువులు చనిపోతే హడావిడి చేసి హంగామా చేసే అటవీ అధికారులు ఒక గిరిజన మహిళ చనిపోతే నేటి వరకు స్పందించకపోవడం, తూతూమంత్రంగా అటవీశాఖ అధికారులు రావడం తప్ప విద్యుత్ ప్రమాద బాధితులను ఆదుకోవడంలో విఫలమయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కేబీ ఆసిఫాబాద్ జిల్లా సిపిఎం కార్యదర్శి కుషణ రాజన్న,కార్యవర్గ సభ్యులు దుర్గం దినకర్, కోట శ్రీనివాస్, గోడిసెల కార్తీక్, దుర్గం రాజ్ కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన పోతుల విగ్నేశ్వర రావు వర్ధంతి వేడుకలు



జగిత్యాల డిసెంబర్, 22 ( ప్రజాపాలన ప్రతినిధి): జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, రాష్ట్ర అధ్యక్షుడు తాళ్లపల్లి రవి ఆద్వర్యంలో తహసిల్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద పోతుల విగ్నేశ్వర రావు 16 వ వర్ధంతిని జిల్లా మాలమహానాడు అధ్యక్షులు మ్యాదరి శ్రీహరి ఘనంగా నిర్వహించారు. అనంతరం శ్రీహరి మాట్లాడుతు ఆనాడు 1994 సంవత్సరం లో దేశంలోనే అగ్రవర్ణాలు భారీగా కుట్రపన్ని రాను రాను దళితులు బలపడి రాజ్యాధికారం దిశగా అడుగులు వేస్తున్నారని అన్న ఆలోచనతో బారికుట్రకు తెరలేపి దళితులలో ఏ బి సి డి అనేవర్గీకరణ తెరలేపారు. ఇదే వర్గీకరణ ఉద్యమం ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లాలోని ఒక గ్రామంలో మొదలు కావడంతో అప్పుడు పి వి రావు మాలమహానాడు వ్యస్థాపించడం జరిగింది. ఆ తరువాత చాలా పరిణామాలు ఎదుర్కోవాల్సి వచ్చిందని అన్నారు. ఇప్పటికైనా దళితులు బహుజనులు అందరం ఓకేతాటిపై నిలబడి రాజ్యాధికారం సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ అధ్యక్షురాలు ఎడ్ల లక్ష్మీ మాధురి, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు సంద్రపు విజయ్, ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల గంగాధర్, జిల్లా ఉపాధ్యక్షులు కల్లు అరుణ్ కుమార్, అరికేల జగన్, రాష్ట్ర నాయకులు తరాల మహేష్, ఎర్రగోకుల కీర్తి కుమార్, నియోజకవర్గం అధ్యక్షులు కోడిపెల్లి సురేష్, ఇంద్రాల నరేష్, రూరల్ మండల అధ్యక్షులు కొండ రాకేష్, మ్యాదరి రమేష్, మంత్రి నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు..

## నారాయణ లో అకాడమిక్ ఫేయిర్ ది గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 22, ప్రజా పాలన :మంచిర్యాల పట్టణంలోని నారాయణ పాఠశాలలో బుధవారం నారాయణ పాఠశాల లో ఘనంగా అకాడమిక్ ఫెయిర్ ది గణితశాస్త్ర దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లల చేసిన నృత్య ప్రదర్శన చూపరులను ఆకట్టుకున్నాయి. గణిత శాస్త్రంలో వారి నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ అబ్బురపరిచారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిదులుగా ఎఎస్ఎం చైతన్య రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రతిభ ను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కవిత , ఎఓ కొండు అనంత రావు , అకాడమిక్ గ్రీన్ నాగరాజు గారు, ఉపాద్యాయని, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప అరట్టు ఉత్సహం



జన్నారం రూరల్, డిసెంబర్ 22, ప్రజపాలన: అయ్యప్ప స్వామి అపట్టు ఉత్సహన్ని మండలంలోని అయ్యప్ప దీక్ష వరులు ఘనంగా నిర్వహించారు, ప్రతి యెషయా నిర్వహించిన అయ్యప్ప స్వామిని బుధవారం బాదంపల్లిలోని గోదావరి జలాలతో అయ్యప్ప భక్తులు అభిషేకం చేశారు, ఈ కార్యక్రమానికి ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖాశ్యాంనాయక్ హజరై పూజలు చేసారు, అనంతరం ఉత్సాహ మూర్తులను మండల కేంద్రంలోని తెలంగాణ విగ్రహం నుండి అయ్యప్ప స్వామి ఆలయం వరకు భక్తి కీర్తనలతో ఊరేగింపుగా తీసుకెళ్లారు, ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన అయ్యప్ప భక్తిలతో పాటు ప్రజలు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ - 2022 దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 22, ప్రజాపాలన :ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం - 2022లో భాగంగా వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి డా? శశాంక్ గోయల్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఓటరు నమోదు కార్యక్రమంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ 18 సం॥ల వయస్సు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకునే విధంగా సంబంధిత శాఖల అధికారులు విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు ఓటర్ల జాబితాను గరుడ యాప్లో నమోదు చేయాలని తెలిపారు. ఓటరు జాబితా సవరణలో భాగంగా చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిష్కరించి తుది జాబితాను సిద్ధం చేయాలని, జనవరి 5, 2022 నాడు అన్ని గ్రామాలలో తుది ఓటరు జాబితాను ప్రచురించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రాజస్వ మండల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పాఠశాలల కేటాయింపుపై మార్గదర్శకాలు విడుదల చేయాలి



బోనకల్ ,డిసెంబర్ 22 ప్రజాపాలన ప్రతినిధి: 317 జీవో అమలు కారణంగా నూతన జిల్లాలకు కేటాయించబడిన ఉపాధ్యాయులకు పాఠశాలల కేటాయింపుకై మార్గదర్శకాలు రూపొందించి వెంటనే విడుదల చేయాలని టియస్ యుటీయఫ్ జిల్లా కోశాధికారి వల్లంకొండ రాంబాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 317 జీవోలో స్థానికత కు ప్రాధాన్యత ఇవ్వడం వలన జూనియర్ ఉపాధ్యాయులకు నష్టం జరిగిందని, బోనకల్ మండలం నుండి పదిమంది సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు, 11 మంది ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయులు మండలం నుండి దూరప్రాంతాలకు వెళ్ళవలసిన పరిస్థితి దాపురించిందని వాపోయారు. స్థానికతకు ప్రాధాన్యత ఇచ్చినట్లయితే న్యాయం జరిగేదని, జిల్లా ఆలోకేషన్ పూర్తయిందని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం నూతన జిల్లాలలో చేపట్టబోయే బదిలీలకు సంబంధించి మార్గదర్శకాలు విడుదల చేయాలని, నూతన బదిలీల వలన భార్యాభర్తలు దూరంగా ఉండవలసి వస్తుంది అని, మ్యూచువల్ బదిలీలకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బి.ప్రీతం,మండల ప్రధాన కార్యదర్శి గుగులోతు.రామకృష్ణ, మండల ఉపాధ్యక్షులు కంభం రమేష్, మండల కోశాధికారి ఆలస్యం పుల్లారావు, ఉపాధ్యక్షురాలు పి.సుశీల, కే అనిల్ కుమార్, పి గోపాల్ రావు, ఎంసిఆర్ చంద్ర ప్రసాద్, శ్రీనివాసరావు,పీ. నరసింహారావు,కె. నాగలక్ష్మి, సౌభాగ్య లక్ష్మి, యన్. సైదారావు, ఎం నారాయణ రావు, టి లక్ష్మి,, వి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నేడు బెల్లంపల్లి లో రైతు సదస్సు: డా. రాజేశ్వర్ నాయక్, కృషి విజ్ఞాన కేంద్రం



మంచిర్యాల బ్యూరో, డిసెంబర్ 22, ప్రజాపాలన :ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి లో ఈ నెల 23 గురువారం రోజున రైతు సదస్సు (కిసాన్ దివాస్) ను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని బెల్లంపల్లి , కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి కో ఆర్డినేటర్ డా. రాజేశ్వర్ నాయక్ పేర్కొన్నారు. మంచిర్యాల , ఆసిఫాబాద్ జిల్లా ల రైతుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని శాస్త్ర సాంకేతిక అంశాలపై రైతులకు అవగాహన కల్పించడం కోసం ఏర్పాటు చేస్తున్నటువంటి ఈ రైతు సదస్సుకు పెద్ద ఎత్తున రైతు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## పీయూష్ గోయల్ క్షమాపణ చెప్పాలి: హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నిస్తే సమయం లేదన్నారు. స్థానిక భాజపా నేతలను కలిసేందుకు సమయం ఉందా? మా ప్రాధాన్యత రైతులు, మీ ప్రాధాన్యత రాజకీయం. ఇంత అవహేళనగా మాట్లాడటం సరికాదు. రాష్ట్ర భాజపా నాయకులు దీనిపై ఏమంటారు?హా భాజపాకు రైతుల ఓట్లు కావాలి కాని వడ్లు అక్కర్లేదు. భాజపా కుటిల నీతికి ఇదే నిదర్శనం అని మండిపడ్డారు.

**అనవసరంగా బురదజల్లే ప్రయత్నాలు సహించం**

పంజాబ్ మాదిరిగా తెలంగాణాలోనూ పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు చేయాలని కోరుతున్నాం. యాసంగిలో ధాన్యంలో కొంటారా లేదా?రైతు బంధు కింద రూ.14,500కోట్లు సహాయం చేశాం. రైతులు ఉచిత విద్యుత్ కూడా అందిస్తున్నాం. రాష్ట్ర పరిధిలో ఉన్న అంశాల్లో రైతులకు మేలు చేస్తున్నాం.హా ధాన్యం కొనుగోలు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశం, నిర్ణయం తీసుకోవాల్సింది కేంద్రమే. గతంలో కరవు వస్తే మెడ మీద కత్తి పెట్టి ధాన్యం సేకరించలేదా? కేంద్రానికి చేతకాకపోతే ధాన్యం ఎగుమతి, దిగుమతి అంశాన్ని రాష్ట్రాలకు ఇవ్వండి. అనవసరంగా బురదజల్లే ప్రయత్నాలను సహించం అన్నారు.

# ముదిరాజులను రాజులుగా చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

## చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్



కొడిమ్యాల, డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): కొడిమ్యాల మండల కేంద్రంలోని ముదిరాజ్ కుల సంఘ భవనం కొరకు ఎం ఎల్ సి కోటా నుండి బండ ప్రకాష్ ముదిరాజ్ నాలుగు లక్షల తొంబై ఐదు వేల రూపాయల ను కేటాయించగా చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్ బుధవారం రోజున భూమి పూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ముదిరాజ్ కులస్తుల అభివృద్ధి కొరకు తెలంగాణ ప్రభుత్వం , రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అనేక పథకాలను ప్రవేశపెట్టారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులలో నీళ్లు నుండి, చెరువులో చేప పిల్లలను వేసి, చేపలు పట్టడానికి వలల నిచ్చి , ద్విచక్ర వాహనాలనిచ్చి, గూడ్స్ బండ్లు, డీసీఎం వ్యాన్ లనిచ్చి , మత్స్యకారులను , ముదిరాజులను రాజులను గా చేస్తూ, సంఘ భవనాల కొరకు నిధులను కేటాయిస్తున్నామని అన్నారు. సంఘ భవనం నిర్మాణం కొరకు మరిన్ని నిధులను కేటాయిస్తానని ఎమ్మెల్యే ముదిరాజ్ లో హామీ ఇచ్చారు. అనంతరం ముదిరాజ్ కుల సంఘం సభ్యులు అందరూ హర్షధ్వనాల మధ్య ఎమ్మెల్యే రవిశంకర్ గారిని షాలువాలతో ఘణంగా నిర్వహించారు. అనంతరం కొడిమ్యాల గౌడ సంఘం వారు శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పూజలు నిర్వహిస్తుండగా ఎమ్మెల్యే రవిశంకర్ శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ని దర్శించుకున్నారు. గౌడ సంఘం వారు ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల సింగిల్విండో చైర్మన్ రాజ నర్సింగరావు, సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ పర్లపల్లి ప్రసాద్, ఎంపీటీసీ లు సామల లక్ష్మణ్, బసన వేణి మహేష్, ఊట్కూరి మల్లారెడ్డి, తె రా స మండల అధ్యక్షులు పులి వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు రొడ్డ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నేరెల్ల మహేష్, కోలాపురం రమేష్, గుండు రాజు, బైరి రాద వెంకటి, తిరుమలేష్, ముదిరాజ్ సంఘం రాష్ట్ర సమన్వయకర్త బల్ల నర్సయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా నాయకులు బల్ల పోచ మల్లు నాయకులు లక్ష్మీ నర్సయ్య, చొక్కాల ప్రభాకర్, తిరుపతి, కోలకాని నత్యం, మొుద్రి అశోక్, రాజేశం, గౌడ్ సంఘం నాయకులు చిలువేరి, నారాయణ గౌడ్, పురుషోత్తం పరుశరాములు గౌడ్, గుర్రం లక్ష్మణ్ గౌడ్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 2 లక్షల 50 వేల సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే సంజయ్



జగిత్యాల, డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): రూరల్ మండలం తాటిపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, టిఆర్ఎస్ నాయకులు ఎంబారి రామ్మోహన్ ఇటీవల కరోనా బారినపడి చికిత్స పొందుతూ మరణించగా సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 2 లక్షల 50 వేల విలువగల చెక్కును వారి కుటుంబ సభ్యులకు బుధవారం ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేసినారు. సీఎం సహాయనిది చెక్కు రావటానికి కృషి చేసిన ఎమ్మెల్యే కు రామ్మోహన్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్, సర్పంచ్ నాడెం రత్నమాల శంకర్, ఉపసర్పంచ్ బక్క శెట్టి గణేష్, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఆంజనేయులు, గ్రామ యూత్ అధ్యక్షుడు గిరీష్, నాయకులు రాజేందర్, రాజన్న ,తిరుపతి, గంగారెడ్డి, మారుతి, తదితరులు ఉన్నారు.

## జాతీయ స్థాయిలో పతకాలు సాధించిన క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల, డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): సాఫ్టబాల్ క్రీడలో జాతీయ స్థాయిలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పతకాలు సాధించిన జగిత్యాల కు చెందిన క్రీడాకారులు చెటి పెల్లి కార్తికేయ, బద్దం సాహిత్య, చిట్ల హన్సిక, విష్ణు ప్రణయ్ లతో పాటు కార్యదర్శి వెంకటేష్ కోచ్ గౌతమ్ లను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అభినందించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ విద్యార్థి విభాగం అధ్యక్షులు యం. ఏ. అరిప్ మరియు చెటి పెల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## బండారు నరేష్ పుట్టినరోజు వేడుకలు



వైరా: వైరా పట్టణ బిజెపి కార్యాలయంలో వైరా అసెంబ్లీ కన్వీనర్ బండారు నరేష్ గారి యొక్క పుట్టినరోజు వేడుకలు పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో వైరా పట్టణ అధ్యక్షులు ఆలె భద్రయ్య గారు %దీజీవీ% పట్టణ అధ్యక్షులు పిల్లి వేంకట సతీష్ పట్టణ ప్రధాన కార్యదర్శులు మనుబోలు వెంకట కృష్ణ గారు, పాప కంటి నరేష్ ఎస్సీ మోర్చ అధ్యక్షులు కంకణాల రాంబాబు, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బేబీ గారు రాయల ప్రతాప్, కూరగాయల దిలీప్ తదితరులు పాల్గొన్నారు. బండారు నరేష్ గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మహిళలు భాజపా పార్టీలో చేరడం జరిగింది.

## నిరుపేద కుటుంబానికి సర్పంచుల ఫోరం ఆర్థిక సహాయం...



బీరుపూర్, డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): బీరుపూర్ మండల్ కండ్లపల్లి గ్రామానికి చెందిన గంగధరి జలందర్ కు ఇటీవల పెంజరు పాము కాటు వేయడంతో కుటుంబంలో రెక్కడితె డొక్కడని పరిస్థితిలో ఉన్న జెలందర్ కు నిస్సయక స్థితిలో ఉన్న వారి కుటుంబానికి బీరుపూర్ మండల్ తెరాస నాయకులు మరియు సర్పంచులు 7 వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో బీరుపూర్ ప్యాక్స్ చైర్మన్ ముప్పాల రాంచందర్ రావు తెరాస మండల్ ప్రెసిడెంట్ నారపాక రమేష్ సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు నల్ల మహిపాల్ రెడ్డి కండ్లపల్లి సర్పంచ్ పర్వతం రమేష్ నాయకులు చుంచు నరేందర్ బందెల రాజేశం చిక్రం మారుతి అజ్మీరా ప్రభాకర్ ఎలుగందుల అశోక్ యేసు శ్రీనివాస్ కొమురవెల్లి గంగధరి పూర్ణచందర్ సతీష్ కుమార్ అశోక్ లచ్చన్న తెరాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే డా.సంజయ్



జగిత్యాల, డిసెంబర్, 22 (ప్రజాపాలన ప్రతినిధి): పట్టణ పద్మనాయక కల్యాణ మండపంలో వెలమ సంక్షేమ మండలి వారి 2022 సంవత్సర నూతన క్యాలెండర్ ను ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ఆవిష్కరించినారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వెంకటేశ్వర రావు, ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, కేడీసీసీ జిల్లా మెంబర్, మాజీ అధ్యక్షులు ముప్పాల రాంచందర్ రావు, మాజీ అధ్యక్షులు పురుషోత్తం రావు, కార్యవర్గ సభ్యులు, వెలమ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


ప్రజాపాలన

జాతీయ తెలుగు దినపత్రిక తెలుగురాష్ట్రాల్లో విస్తృత పర్చేందుకు మా బిజినెస్ అసోసియేట్స్‌ను మీకు పరిచయం చేస్తున్నాం. దిగువ ఇవ్వబడిన బిజినెస్ అసోసియేట్స్ 'ప్రజాపాలన' జాతీయ తెలుగు దినపత్రికలో వార్తా సంబంధ విషయాల్లో,ప్రకటనలు స్వీకరించేందుకు,ప్రజాపాలన దిన పత్రిక చందా విషయమై ఎప్పుడూ మీకు అందుబాటులో ఉంటారు.

బిజినెస్ అసోసియేట్స్-టెలిఫోన్ నెంబర్లు

| | | |
|---|---|---|
| కడమంచి నారాయణ దాస్ | చేవెళ్ల | 9849526878 |
| డి. వరప్రసాద్ | తెల్లాపూర్ | 9553999990 |
| గణేష్ | బాలాపూర్ | 7993047109 |
| నరోత్తమ్‌రెడ్డి | మేడిపల్లి | 9346970159 |
| వెంకటచారి | మందమర్రి | 9440868581 |
| వెంకటస్వామి | మంచిర్యాల | 9515048103 |
| కళ్యాణ్ సి.ఎం. | కూకట్‌పల్లి | 7842672389 |
| ఎం. గైబులు | వికారాబాద్ | 9704570475 |
| జి.వి. శైలజ | శేర్లింగంపల్లి | 8919627871 |
| సత్య కిషోర్ | సిద్దిపేట | 6309723472 |
| బోడ మనోహర్ నంద | కరీంనగర్ | 9492927684 |
| బోడ మమత | జగిత్యాల | 9491127684 |
| రాజేందర్ ప్రసాద్ | ఖమ్మం | 7013953536 |
| పి.ఎన్.శ్రీనివాస్ | మధిర | 9030821362 |
| గంజిగుంట్ల వెంకన్న | పాలేరు | 9848895405 |
| ఆర్.రాజేశ్వర్ రావు | మయూర్ సెంటర్ | 9160400339 |
| మాలేడు నరేందర్ | ఖమ్మం రూరల్ | 8074550397 |
| టిఎస్.చక్రవర్తి | ఖమ్మం టౌన్ | 9948327333 |
| కోన.నరసింహారావు | మధిర రూరల్ | 9949426541 |
| ఆర్.శ్రీనివాస్ | ఎర్రుపాలెం మండలం | 8501020885 |
| బుక్య.శ్రీను | బోనకల్ | 868810293 |
| రత్నకిషోర్ నంద్రు | ఎర్రుపాలెం | 8142196692 |
| సి.మల్లేష్ | ఇబ్రహీపట్నం | 9618028334 |
| భుక్య శ్రీను | బోనకల్ | 86881020885 |
| సాయికృష్ణ | వైరా | 9951486635 |
| పి.పండు | చేవేళ్ల | 9963293635 |
| గొల్లపూడి దశరథన్ | జిల్లేడు, చౌదరిగూడ | 9951334682 |
| పుప్పాల కిరణ్ కుమార్ | రాజేంద్రనగర్ | 9666603538 |


## ఉన్నతమైన సమాజ నిర్మాతలు విద్యార్థులు

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 22 ప్రజాపాలన : ఉన్నత సమాజ నిర్మాణానికి విద్యార్థుల అనుపమానమని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ వికారాబాద్ మున్సిపల్ పరిధిలో కొత్తగడిలోని టిఎస్డబ్ల్యూఈఎస్ జూనియర్ కళాశాలలో నిర్వహించిన జాతీయ గణిత దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శనను తిలకించి విద్యార్థుల మేధాశక్తిని ప్రశంసించారు. పురాతన కాలం నుండి, భారతదేశంలో ఆర్యభట్ట, శకుంతల దేవి, బ్రహ్మగుప్తా, మహావీర, శ్రీనివాస రామానుజన్ వంటి జ్ఞానులు, పండితులు గణిత రంగానికి ఆదర్శప్రాయంగా చేసిన కృషి ప్రపంచంలో ఆదర్శంగా నిలిచారని విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించి ప్రపంచ దేశాలతో మనం పోటీపడాలన్నారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా తెలంగాణలో గురుకులాలు కార్పొరేట్ విద్యకు ధీటుగా పేద విద్యార్థులకు నాణ్యమైన, శాస్త్రీయమైన విద్యను అందిస్తున్నాయి అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్, పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రమేష్ కుమార్, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు రాజమల్లయ్య, %=జూ% శారద, ప్రిన్సిపాల్ అపర్ణ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో మౌలిక వసతుల రీత్యా ఆర్థిక సహాయం అందజేశారు ఉప్పర్ గూడ సర్పంచ్ బూడిద రామిరెడ్డి



ఇబ్రహీంపట్నం డిసెంబర్ తేదీ 22ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మండలం లో ఉన్న సాంఘిక సంక్షేమ బాలుర పాఠశాల లో వాష్ రూమ్ ల కోసం మరియు ఇతర మౌలిక వసతులు కల్పన కొరకు బూడిద రాంరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షులు ఉప్పరిగూడ సర్పంచ్ బూడిద రామ్ రెడ్డి గారు 50 వేల రూపాయల నగదును పాఠశాల ప్రిన్సిపాల్ కి పేరెంట్స్ కమిటీ అధ్యక్షులకు అందజేయడం జరిగింది అలాగే వైస్ ఎంపీపీ మంచిరెడ్డి ప్రతాపరెడ్డ 50 వేల రూపాయల చెక్కును అందిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎంపిపి కృపేష్ ఎంపిడివో మహేశ్ బాబు సర్పంచులు ఎంపీటీసీలు అధ్యాపకులు పాల్గొన్నారు

## మధిర నియోజక వర్గానికి చెందిన విద్యుత్ శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు



మధిర డిసెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి : మధిర నియోజకవర్గ పరిధిలో ఐదు మండలాల %ూజు% లు,%ూణజు% ల తొ మధిర నియోజకవర్గం లోని కరెంటు సంబంధించిన పలు సమస్యలు నూతన ట్రాన్స్ఫారం లు ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్ల మార్పిడి, కరెంట్ పోల్స్,మార్పిడి, నూతన కరెంట్ పలు సమస్యలు పై రివ్యూ ఏర్పాటుచేసిన జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర నియోజకవర్గం లోని ఎలక్ట్రిసిటీ లో ఉన్న సమస్యలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సాధ్యమైనంతవరకు పూర్తి చేసుకున్నం,మిగిలిన పనులు కూడా అతి త్వరలోనే పరిష్కరించాలి, రైతుల శ్రేయస్సు కోసం ముఖ్యమంత్రి నాణ్యమైన ఉచిత కరెంటు ఇవ్వడం జరుగుతుందని ఇస్తున్న టువంటి కరెంటును చిన్న చిన్న సమస్యల వల్ల రైతులు ఇబ్బంది పడకుండా మనం పరిష్కరించగలిగితే రైతులకు మేలు జరుగుతుందని, నియోజకవర్గంలోని కరెంటు సమస్య గుర్తించి వెంటనే పూర్తిచేయాలని అన్నారు.

## పార్టీ పటిష్టతకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్



వికారాబాద్ బ్యూరో 22 డిసెంబర్ ప్రజాపాలన : టిఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠతకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ మర్పల్లి మండల కేంద్రంలోని ఎంసిఎం ఫంక్షన్ హాల్ లో జరిగిన మర్పల్లి మండల తెరాస పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెరాస పార్టీ అధ్యక్షులు కెసిఆర్ నాయకత్వంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ సూచనలతో పట్టణ స్థాయి నుండి గ్రామ స్థాయి వరకు తిరుగులేని శక్తిగా తెరాస పార్టీ మరింత బలోపేతానికి కృషి చేద్దామన్నారు. మన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ ఉండాలని, ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ రాష్టం పై కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియ జేయాలన్నారు. తెరాస పార్టీ కోసం పని చేసే నాయకులు, కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లో వదులుకోమని వారికి తగిన స్థానం, గుర్తింపు ఎప్పటికీ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కల్లూరు మోడల్ స్కూల్ కి అదనపు బస్సు ట్రిప్పులు నడపాలని వినతి



కోరుట్ల,డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి):కోరుట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ కి కల్లూరు గ్రామం లో ఉన్నటువంటి మోడల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం ఆర్టీసీ బస్సు ట్రిప్ ను పెంచమని అలాగే కల్లూరు గ్రామం నుండి మూడు ట్రిప్పులు అదనంగా నడపాలని కల్లూరు గ్రామ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ పూజారి నర్సయ్య వినతి పత్రం సమర్పించారు.

## నేను పుట్టి పెరిగిన ప్రపంచం..



బిఎస్.రాములు

## ఇరుగు పొరుగు

అలాగే కస్తూరి లక్ష్మణ్ కూడా ఇలాంటి షాపే పెట్టాడు. కస్తూరి లక్ష్మణ్ 1962లో ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓడిపోయాడు. పద్మశాలీలే తనకు సహకరించలేదని చాలా ఫీలయ్యాడు. డిప్రెషన్‌లో కూరుకుపోయాడు. ఆ తరువాత ఆత్మహత్య చేసుకున్నాడు. ఉప్పులంచ శంకర్‌కు సన్నిహిత బంధువు కావడంతో కస్తూరి లక్ష్మణ్ షాపులకు వెళ్తుండే వాడిని. ఆయన ఆత్మహత్య చేసుకొని చనిపోవడం జీవితంలో మరపురాని సంఘటన. అదే ఎన్నికల్లో కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గానికి పద్మశాలీ కులానికి చెందిన ఈశ్వరయ్య ఇండిపెండెంట్‌గా పోటీ చేసి కొద్ది ఓట్లతో ఓడిపోయాడు. ఉప్పులంచ శంకర్ తొమ్మిదో తరగతి చదువుతున్నప్పుడు ఈ ఇద్దరికోసం బాగా ఎన్నికల ప్రచారం చేశాడు. ఉప్పులంచ శంకర్ వీరి గురించి చెపుతుండే వాడు.నూలు అద్దకం, నూలు, బట్టల వ్యాపారం పద్మశాలీలే చేసేవాళ్లు. కోమట్లు కిరాణా షాపులు నడిపే వాళ్లు. కూరగాయల మారు బేరం ముస్లిమ్‌లు, తెనుగు వాళ్లు (ముదిరాజ్) చేసే వాళ్లు. అప్పుడే గంటకు ఇంత అని ఇచ్చే సైకిల్ టాక్సీలు మొదలయ్యాయి. డిటెక్టివ్ నవలలను కిరాయికిచ్చే షాపులుసైకిల్ టాక్సీతో కలిసి వుండేవి. గంట కిరాయికి తీసుకొని అంగట్లో, హైస్కూల్ గ్రౌండ్లో సైకిల్ తొక్కడం నేర్చుకునే వాళ్లం. మోకాళ్లు, మోచేతులు చాలాసార్లు పడి దెబ్బలు తాకించుకున్నాక సైకిల్ సీటుపై ఎక్కి సైకిల్ తొక్కడం వచ్చేసింది. దెబ్బలకు అమ్మ పసుపు నూనె రాసేది. హిందీ పాఠం ఒకటి 'సైకిల్ కి సవారి' చదివినప్పుడు మా అనుభవాలన్నీ గుర్తుకొచ్చి బాగా నవ్వుకొనే వాళ్లం.చిన్నప్పుడు ధైర్య, సాహసాలకు చెట్టు మీంచి నేలమీదికి దూకుతూ మ్యానపురి రాజనర్సయ్య 'జై పాతాళ భైరవి' అని అరిచేవాడు. మరొక మిత్రుడు గుర్రం నరహరి దూకుతూ 'నరుడా ఏమి నీ కోరిక' అని అరిచేవాడు. 'నమో వెంకటేశా, నమో తిరుమలేశా' అనే ఘంటశాల పాటతో సినిమా ప్రారంభ రికార్డులు వేసేవాళ్లు. సినిమాల్లో న్యూస్‌రీళ్లు చూపించే వాళ్లు. ట్రైల్ సినిమాలు చూపేవాళ్లు. వెంకటేశ్వరమహత్యం సినిమా వచ్చాక చుట్టుపక్కల పల్లెలనుండి ఎడ్లబండ్లు కట్టుకొని జాతరలాగా చూసుటానికి వచ్చే వాళ్లు. జవహర్ టాకీసు ఆవరణలో వెంకటేశ్వరుని విగ్రహం పెడితే వేలాది మంది భక్తితో పూజించి కొబ్బరికాయలు కొట్టేవాళ్లు. అలా ఆ సినిమాతో తిరుపతి వెంకటేశ్వర స్వామి మా ప్రాంతంలో ఎన్నోరెట్లు ఎక్కువ ప్రచారం పొందాడు. అయితే మా చిన్నమ్మ వాళ్ల వెంకటాపురంలో వెంకటేశ్వర స్వామి గుడి గుట్టమీద వుండేది. అక్కడ మేకలు, కోళ్లు కోసుకొని మొక్కులు తీర్చుకొని జాతర జరిపేవాళ్లు. 1960లో జవహర్ టాకీసులో వెంకటేశ్వర మహత్యం సినిమా ఆడింది. వెంకటేశ్వరుని విగ్రహాన్ని కూడా టాకీసు ముందు పెట్టారు. అప్పుడు నేల టిక్కెట్టు 23 పైసలు. కిందంతా ఇసక. బెంచికి 60 పైసలు, కట్టె కుర్చీకి రూపాయిపావల. ఆడవాళ్లకు ప్రత్యేకమైన పరదాలతో సీట్ల ఏర్పాటు వేరుగా వుండేది. వారి గేట్లు వేరుగా వుండేవి. బెంచీల్లో, కుర్చీల్లో నల్లులు కుట్టేవి. 1962లో జవహర్ టాకీసులో లవకుశ సినిమా చాలా రోజులు ఆడింది. అప్పుడు ఇరవై ఎనిమిది పైసలున్న టిక్కెట్ శతదినోత్సవం వచ్చేసరికి 31 పైసలు అయ్యింది. దేవతల, రాజుల జానపద సినిమాలు బాగా చూసే వాళ్లం. కట్టె కత్తులు తయారు చేసుకొని యుద్ధాలు చేసే వాళ్లం. సినిమాలు చూస్తే చెడిపోతారని, సినిమాల్లో ఏం వుంటదని తాత, అమ్మ, అమ్మమ్మలు, మా మామ వారించేవాళ్లు. దేవతల సినిమాలు, రాజుల సినిమాలు వచ్చినాయని అడిగితే సరే పొమ్మని అనుమతిచ్చే వాళ్లు.

(మిగతాభాగం రేపటి సంచికలో..)

## సాఫ్టుబాల్ క్రీడలో పథకం సాధించిన చిట్ల హన్సిక ను అభినందించిన మున్సిపల్ చైర్పర్సన్ డా.భోగ. శ్రావణి



జగిత్యాల, డిసెంబర్, 22 (ప్రజాపాలన ప్రతినిధి): సాఫ్టుబాల్ క్రీడలో జాతీయ స్థాయిలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి పథకం సాధించిన జగిత్యాల కు చెందిన క్రీడాకారిని చిట్ల హన్సిక, పాటు కార్యదర్శి కోచ్ గౌతమ్ లను మున్సిపల్ ఛైర్పర్సన్ డా.భోగ. శ్రావణి ప్రవీణ్ అభినందించినారు. ఈ కార్యక్రమంలో తెరాస నాయకులు కొలగాని సత్యం, శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్, వైస్ ప్రిన్సిపాల్ అనుజ్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసన

### ఎమ్మెల్సీ ఎల్.రమణ, ఎమ్మెల్యే సంజయ్, జెడ్పీటీసీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్

జగిత్యాల డిసెంబర్, 20 (ప్రజాపాలన ప్రతినిధి): వరిధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా టీఆర్ ఎస్ పార్టీ పిలుపు మేరకు జగిత్యాల నియోజకవర్గంలోని నిజామాబాద్ హైవే చల్ గల్ క్రాస్ రోడ్ వద్ద ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ పాల్గొన్నారు. అంతకు ముందు రైతులు ప్రధాని మోది దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి ప్రధాన రహదారిపై ఉంచి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ ద్వంద వైఖరితో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని జిల్లా వ్యాప్తంగా 410 వరిధాన్యం కొనుగోలు సెంటర్లు ప్రారంభించామని, ఈ వానాకాల సీజన్ లో 32లక్షల 7 వేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసి 36,480 మంది రైతులకు మూడు కోట్ల ఎనభై రెండు లక్షల నగదు చెల్లింపులు జరిపామని అన్నారు. యాసంగికి సంబంధించి 53,97,920 లక్షల మెట్రిక్ టన్నులకు గాను 19 లక్షల 5168 వేల మెట్రిక్ టన్నులు మాత్రమే ఫుడ్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు చేసిందని ఇంకా 17 లక్షల 0368 వేల మెట్రిక్ టన్నులను ఎఫ్ సీఐ కొనుగోలు చేయాల్సి ఉందని అన్నారు. యాసంగికి సంబంధించిన లక్షలాది క్వింటిళ్లు ఇంకా రైస్ మిల్లులోనే ఉన్న పరిస్థితి నెలకొందని పక్కనే రైల్వే స్టేషన్ ఉన్న వ్యాగన్లు పంపక కొనుగోలు జరగక రైతన్నలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఎమ్మెల్సీ ఎల్ రమణ మాట్లాడుతూ రైతుల చావుడప్పు నిరసన కార్యక్రమంతోనైనా కేంద్రానికి కనువిప్పు కలిగి రైతులకు మేలు చేయాలని, కాళేశ్వరం లాంటి భారీ ప్రాజెక్టులు నిర్మించుకుంటూ రైతుల పక్షాన ముఖ్యమంత్రి కేసీఆర్ ఉంటే రైతుల విషయంలో కేంద్రం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందన్నారు. జడ్పీ చైర్ పర్సన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ కేంద్ర మంత్రి కొనబోం అని ఖరాఖండిగా చెబుతుంటే రాష్ట్ర బీజేపీ ఎంపీలు మరో వాదన వినిపిస్తున్నారని లిఖితపూర్వకంగా రైతులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా.చంద్రశేఖర్ గౌడ్, మునిసిపల్ చైర్ పర్సన్ భోగశ్రావణి ప్రవీణ్, ఎంపీపీ పాలెపు రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ దామోదర్ రావ్, పీఏసీఎస్ చైర్మన్ మహిపాల్ రెడ్డి, చల్ గల్ గ్రామ సర్పంచ్ గంగనర్సురాజన్న, మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, సురేందర్ రావు, గట్టు సతీష్,రైతు బంధు మండల కన్వీనర్లు నక్కల రవీందర్ రెడ్డి, శంకర్, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ ఎల్లారెడ్డి, సర్పంచులు, నాయకులు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు

## విలియమ్ స్కూల్లో ప్రభుత్వం బట్టలపంపిణి కార్యక్రమం



తాండూర్ ప్రజా పాలన ప్రతినిధి: తాండూరు పట్టణంలోని విలియమ్ స్కూల్లో ప్రభుత్వం బట్టలపంపిణి కార్యక్రమం మంగళవారం రాత్రి వైభవంగా జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హాజరై బట్టల పంపిణీ కార్యక్రమం చేశారు ప్రతి మతానికి సంక్షేమ పథకాలు అందించడమే టిఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయమని అన్నారు ప్రజలందరూ నూతన దుస్తులు ధరించి పండుగలలో చేసుకోవాలని కొత్త బట్టలతో పండుగను చేసుకోవాలని వారు కోరారు డాక్టర్ పి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అన్ని మతాలు కలిసిమెలిసి పండగలు చేసుకోవాలని క్రిస్మస్ పండుగను చేసుకోవాలని లక్ష్యంతోనే వారు అందరూ బాగుండాలని లక్ష్యంతోనే కొత్తబట్టలు ధరించి ఈ పండుగను తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం బట్టల పంపిణీ కార్యక్రమం చేపట్టిందని తెలిపారు పండుగలు చేసుకోవడం వల్ల ఆధ్యాత్మికత చిరుతపులి పెరిగి ప్రజల విజయం సాధిస్తారని తెలిపారు తాండూరు శాసనసభ్యులు రోహిత్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ కలిసి మంత్రి క్రిస్మస్ పండుగను చేసుకోవాలని తెలిపారు క్రైస్తవ మతంలో నిరుపేదలకు బట్టలు అందిస్తున్నట్లు తెలిపారు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని చెప్పారు తాండూర్ మున్సిపల్ చైర్మన్ స్వప్న మాట్లాడుతూ మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ కార్యక్రమం చేయబట్టి బట్టలను ఇస్తుందని తెలిపారు క్రైస్తవులు పెంచుకొని ఆధ్యాత్మిక కల్పించుకొని తెలుసుకొని కరుణ వ్యాధి రాకుండా మాస్కు ధరించి పండుగలు జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విట్టల్ నాయక్ డిసిసిబి చైర్మన్ లక్ష్మారెడ్డి యాలాల ఎంపీపీ బాలేశ్వర గుప్త కాల్ దీప నర్సింలు తదితరులు పాల్గొన్నారు ఈనెల 25వ తేదీన ఏసు క్రీస్తు జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కొత్తబట్టలు అందించిందని సంతోషాలతో పండుగను జరుపుకోవాలని అన్నారు.

## గడ్డం వెంకట స్వామి (కాక)7 వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



కోరుట్ల,డిసెంబర్ 22 (ప్రజాపాలన ప్రతినిధి): కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి జువ్వాడి నర్సింగరావు మరియు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు సూచనలతో గడ్డం వెంకట స్వామి గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు.గడ్డం వెంకటస్వామి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోని పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు.గడ్డం వెంకట స్వామి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీకి చెందిన ముఖ్య నేత గడ్డం వెంకట స్వామి కాక గా అందరికి సుపరిచితులు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కావాలని గట్టిగా డిమాండ్ చేస్తూ ఆమోదయోగ్యమైన రీతిలో పోరాటం చేసిన చరిత్ర కాక సొంతం.7 సార్లు పార్లమెంట్ సభ్యునిగా గెలిచి బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఎనలేని సేవ చేశారు.కేంద్ర మంత్రిగా మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్రమంత్రిగా ఆయన సేవలు చిరస్మరణీయం.ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమండ్ల సత్యనారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ సత్యం రావు, పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షులు సోగ్రబీ, ఎస్సి సెల్ కోరుట్ల టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల కృష్ణ ప్రసాద్, కోరుట్ల టౌన్ సెక్రటరీ మ్యాకల నర్సయ్య, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంఛార్జి ముహమ్మద్ నసీర్, కండ్లే నరేష్ లు పాల్గొన్నారు.

## బెల్లంపల్లిలో ఘనంగా కాక వెంకటస్వామి 7వ వర్ధంతి

### నివాళులు అర్పించిన తెలంగాణ మాలమహానాడు నాయకులు



బెల్లంపల్లి: డిసెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధి: మంచిర్యాల బెల్లంపల్లి పట్టణంలో మాజీ కేంద్రమంత్రి స్వర్గీయ కాక వెంకట స్వామి ఏడవ వర్ధంతి కార్యక్రమాన్ని మాలమహానాడు కార్యకర్తల ఆధ్వర్యంలో బుధవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాలమహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు సబ్బని రాజనర్సు ఏ ఎం సి ఏరియాలోని వెంకట స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాజనర్సు మాట్లాడుతూ కాకా వెంకటస్వామి దళిత వర్గాల ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన మహనీయుడని, దళిత హక్కులను కాపాడడంలో ముందుండి నిలిచిన వ్యక్తి అని ఆయన అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సబ్బని రాజనర్సు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసర్ల యాదగిరి, నియోజకవర్గ అధ్యక్షుడు ఎరుకల శ్రీనివాస్, నిచ్చ కోళ్ల పుల్లయ్య, చిట్టి పోశం, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనివాస రామానుజన్ 134వ జయంతి




వైరా, : శ్రీనివాస రామానుజన్ 134వ జయంతి పురస్కరించుకుని న్యూ లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో గణిత దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా గా పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి భూమేష్ రావు గారు రు రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి రామానుజన్ ప్రతిభను కొనియాడారు విద్యార్థులు లు రామానుజన్ నెంబర్ 1729 గురించి అతడు కనుగొన్న తీరం మరియు ఫార్ములాలు కొన్నింటిని వివరించి ఆకట్టుకున్నారు మ్యాథ్స్ మ్యాజిక్ సాంగ్స్ సాలిడ్ సేఫ్ మ్యాథ్స్ఆక్టివిటీ లో భాగంగా యూదులు ఉపయోగించు ప్రతి వైపు ఒకే కలర్ వచ్చేలా ఏర్పాటు చేయడం ప్రైమరీ విద్యార్థులకు ఆట పాట లతో గణితంనేర్పించడం ఫ్లకార్డులు ఉపయోగించి ఈ నెంబర్ యొక్క ప్రాధాన్యతను వివరించే తీరు అద్భుతంగా ఉంది ఈ సందర్భంగా గా గా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరస్పాండెంట్ భూమేష్ రావు సెకండరీ స్కూల్ ప్రిన్సిపాల్ భువన ప్రసాద్ ప్రిన్సిపాల్ షాజీ మాథ్యూ ఏవో ఎస్ నరసింహారావు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా మ్యాథమెటిక్స్ డే



మధిర ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్22 :స్కూల్ లో ఘనంగా మ్యాథమెటిక్స్ డే నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు మ్యాథమెటిక్స్ సంబంధించిన అనేక ఎగ్జామినేషన్ ప్రదర్శించి నారు ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బి. అంజన బాబు పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ శాస్త్ర సాంకేతిక రంగాలలో మ్యాథమెటిక్స్ ఉపయోగం గురించి విద్యార్థులకు తెలియ పరిచారు. ఈ సందర్భంగా మ్యాథమెటిక్స్ టీచర్స్ ను ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు,నారాయణ రావు, మాధవి మరియు స్కూల్ అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం మ్యాథమెటిక్స్ టాలెంట్ టెస్టు విజేతలకు బహుమతులు అందజేశారు.

## మాటూరు గ్రామంలో ఇరుముడి మహోత్సవం



మధిర ప్రజా పాలన ప్రతినిధి డిసెంబర్22 మధిర మండలం మాటూరు గ్రామంలో అయ్యప్ప మాల దారుల ఇరుముడి పర్వదినాన్ని పురస్కరించుకొని అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క అన్నదాన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ శ్రీ మేడిశెట్టి లీలావతిసర్పంచ్ ఆధ్వర్యంలో భారీ అన్నదానం చేశారు అదేవిధంగా మా గ్రామంలోఇరుముడి కార్యక్రమాన్ని మా గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా సేవ కార్యక్రమం చేసి అయ్యప్ప స్వామి ఇరుముడి కార్యక్రమాన్ని జయప్రదం చేశారని తెలిపారు అనంతరం ప్రజలకు తీర్థప్రసాదాలు అందించారు అన్నం పరబ్రహ్మ స్వరూపం అని అన్నదానం చేయడం వల్ల స్వామి కృపకు పాత్రులు అవుతారని తెలిపారు ఈ కార్యక్రమంలో లోమరియు ఉప సర్పంచ్ కాశి కోటేశ్వరావు ఎంపీటీసీ అడపాల వెంకటేశ్వర్లు సొసైటీ ఉపాధ్యక్షులు కుర్ర శ్రీనివాసరావు మరియు గ్రామ పెద్దలచే ప్రారంభించడం జరిగింది.

## నిదానపురం గ్రామంలో ముమ్మరంగా వ్యాక్సినేషన్

సెకండ్ డోస్ 100% పూర్తిసహకరించిన గ్రామ ప్రజలకు, పంచాయతీ కార్యదర్శి హరికృష్ణకు ప్రత్యేక కృతజ్ఞతలు సర్పంచ్ బాధా కృష్ణారెడ్డి మధిరడిసెంబర్ 22 ప్రజా పాలన ప్రతినిధిమధిర మండలంమాటూరుపేట పిహెచ్సి పరిధిలోని నిదానపురం గ్రామంలో కోవిడ్ వ్యాక్సినేషన్ సెకండ్ డోస్ 100% ఈరోజుతో పూర్తయినట్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ బాధా కృష్ణారెడ్డి తెలిపారు. వైద్య సిబ్బంది సహకారంతో, గ్రామ ప్రజలలో అవగాహన ఉండటం వల్లే ట్ వ్యాక్సినేషన్ హండ్రెడ్ పర్సెంట్ పూర్తి చేశామన్నారు. గ్రామ పంచాయతీ సెక్రెటరీ రేగళ్ల హరికృష్ణ వైద్య సిబ్బందితో కలిసి ప్రతి ఇంటికీ తిరుగుతూ, ప్రజలకు వ్యాక్సినేషన్ పై అవగాహన కల్పిస్తూ హండ్రెడ్ పర్సెంట్ పూర్తి చేసినందుకు వారికి నా తరపున , గ్రామ ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు.ఈ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో ఏఎన్ఎం రాజ్యలక్ష్మి, అంగన్వాడి టీచర్ లలిత, విఏఓ శిరోమణి పాల్గొన్నారు.

## మిరప తోట ను పరిశీలించిన తెలుగుదేశం నాయకులు



బోనకల్, డిసెంబర్ 22 ప్రజాపాలన ప్రతినిధి: బోనకల్ మండలం నారాయణపురం గ్రామంలో మిరప తోటల నిపరిశీలించి నష్టపోయిన మిర్చి రైతులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ ఖమ్మం పార్లమెంట్ అధ్యక్షుడు కూరపాటి వెంకటేశ్వర్లు ,రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ మోహన్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటరీ తెలుగు రైతు అధ్యక్షులు నందమూరి సత్యనారాయణ, పార్లమెంటు ప్రధాన కార్యదర్శి గుత్తా సీతయ్య, పార్లమెంటరీ లోకల్ ఉపాధ్యక్షులు అందాల రామకోటి, పార్లమెంట్ కమిటీ సభ్యులు హనుమంత రావు, మండల పార్టీ అధ్యక్షులు రావుట్ల సత్యనారాయణ, కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు తాతా సుధాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## మెమోరీస్ ఆఫ్ 'శ్యామ్ సింగ రాయ్'




ఒక సినిమా షూటింగ్ దశలోనే అది ఏ స్థాయిలో చిరస్థాయిగా నిలిచిపోనుందో ముందే తెలిసిపోతుంటుంది. అంతే కాకుండా ప్రాణం పెట్టి వర్క్ చేసిన సినిమా ఫలితాన్ని కూడా ముందు ఊహించేసిన నటీనటులు మేకర్స్ ఆ సినిమాకు సంబంధించిన మెమరీస్ ని బద్రంగా చూసుకుంటుంటారు. అలాంటి సందర్భాన్నే శ్యామ్ సింగ రాయ్ టీమ్ ఆస్వాదిస్తోంది. ఈ సినిమా షూటంగ్ సందర్భంగా ఆన్ లొకేషన్ లో తీసుకున్న ఫొటోలని తాజాగా మేకర్స్ విడుదల చేశారు. నేచురల్ స్టార్ నాని ద్విపాత్రాభినయం చేసిన చిత్రమిది. రాహుల్ సంక్రీత్యన్ సరికొత్త కథతో చేసిన ప్రయోగమే ఈ సినిమా.వెంకట్ బోయినపల్లి నిహారిక ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ పై కేవలం నాని టాలెంట్ పై వున్న నమ్మకంతో ధైర్యం చేసి నిర్మించిన చిత్రమిది. యూత్ హార్ట్ త్రోబ్స్ సాయి పల్లవి కృతిశెట్టి మడోన్నా సెబాస్టియన్ హీరోయిన్ గా నటిచారు. టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్ తో సరికొత్త నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 24న ప్రపంచ వ్యాప్తంగా ఐదు భాషల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రధాన భాగం కోల్కతా నేపథ్యంలో సాగనుంది.ఈ చిత్రంలో నాని ద్విపాత్రాభినయం చేసిన విషయం తెలిసిందే. ఒక పాత్రలో ఫిల్మ్ మేకర్ వాసుగా మరో పాత్రలో జర్నలిస్ట్ శ్యామ్ సింగ రాయ్ గా కనిపించబోతున్నారు. ఇందులో సాయి పల్లవి దేవదాసీగా కథకు కీలకమైన పాత్రలో నటించింది. ఆమె పాత్ర సినిమాలో కీలకంగా నిలవనుంది. ఫ్రీ ఇండిపెండెంట్ సమయంలో బెంగాళ్ లోని స్త్రీలు దేవదాసీ వ్యవస్థని ఎదుర్కొని దుర్భర జీవితాన్ని గడిపారు. దీన్ని ప్రశ్నిస్తూనే అత్యాచారాలు సమాజిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడిన ఓ వ్యక్తి కథని ఇందులో ప్రధానంగా చూపించారు. సరికొత్త నేపథ్యంలో నానిని కొత్తగా ప్రజెంట్ చేసిన ఈ సినిమాకు సంబంధించిన వర్కింగ్ స్టిల్స్ ని చిత్ర బృంద తాజాగా విడుదల చేసింది. మెమోరీస్ ఆఫ్ శ్యామ్ సింగ రాయ్గా ఈ ఫొటోలు నెట్టింట వైరల్ గా మారాయి. బెంగాల్ వాతావరణం.. 1970లో జరిగే కథ కోసం క్యారెక్టర్ లని మలిచిన తీరు.. వారి కాస్ట్యూమ్స్ కోసం దర్శకుడు పడిన కష్టం తాజాగా విడుదల చేసిన ఆన్ లొకేషన్ స్టిల్స్ లో కనిపిస్తోంది. దీంతో ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి.

### నాగార్జున "బంగార్రాజు" విడుదల పై టెన్షన్




బిగ్గెస్ట్ ఫెస్టివల్ కి రిలీజ్ తేదీ లో మార్పులు జరిగాయి. ఇప్పటికే సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా నటిస్తున్న సర్కారు వారి పాట చిత్రం పోస్ట్ పోన్ కాగా, పవన్ కళ్యాణ్ భీమ్లా నాయక్ ఫిబ్రవరి కి వాయిదా పడింది. ప్రస్తుతం సంక్రాంతి పండుగ బరిలో రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన రౌద్రం రణం రుధిరం చిత్రం ఉంది. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, జూనియర్ ఎన్టీఆర్ లు ఈ చిత్రం లో కలిసి నటిస్తున్నారు.అదే విధంగా రాధా కృష్ణ కుమార్ దర్శకత్వం లో తెరకెక్కిన రాధే శ్యామ్ చిత్రం సంక్రాంతి బరిలో నిలిచింది. ప్రభాస్ హీరోగా నటిస్తున్నారు. ఆర్ ఆర్ ఆర్ మూవీ జనవరి 7 వ తేదీన విడుదల కానుంది. అదే విధంగా రాధే శ్యామ్ 14 వ తేదీన విడుదల కానుంది. అయితే అక్కినేని నాగార్జున, నాగ చైతన్య రమ్య కృష్ణ, కృతి శెట్టి లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న బంగార్రాజు చిత్రం విడుదల పై ఇంకా సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. ఈ చిత్రం జనవరి 15 వ తేదీన విడుదల కావలసి ఉంది. అయితే దీని పై ప్రకటన కోసం నిర్మాతలు, మిగతా సినిమాలు ఎదురు చూస్తున్నాయి. మరి దీని పై నాగ్ టీమ్ ఎలా స్పందిస్తుందో చూడాలి.

## ట్రిపుల్ ఆర్ ఆనందం అంతవరకేనా... ?




ట్రిపుల్ ఆర్ లో ఒక్కసారిగా ధీమా పెరిగింది. తెలుగు స్టేట్స్ వరకూ అన్ని అడ్డంకులూ తొలగిపోయాయి. మధ్యలో పోటీకి వచ్చిన సినిమాలు కూడా తప్పుకున్నాయి. ఇక బోరవిడుచుకుని మరీ గ్రాండియర్ గా రిలీజ్ కి రెడీ అవుతోంది కౌంట్ డౌన్ స్టార్ట్ అయింది. బాహుబలి వన్ టూ తరువాత ఒక తెలుగు సినిమాకు వేల కోట్ల రెవిన్యూ తీసుకువచ్చిన ఘనుడుగా రాజమౌళిని అంతా కీర్తించారు.ఆ తరువాత వస్తున్న ట్రిపుల్ ఆర్ మూవీ సంగతేంటి అన్న చర్చ కూడా ఒకవైపు ఉంది. మరో వైపు చూస్తే బాహుబలి టూ వేయి కోట్ల పైన కలెక్షన్లు వసూల్ చేసి ఈ రోజుకీ టాప్ ఇండియన్ మూవీస్ లో నంబర్ వన్ ప్లేస్ లో ఉంది. దాన్ని కొట్టడం ఇప్పటిదాకా ఎవరికీ సాధ్యపడలేదు. మరి రాజమౌళి డైరెక్షన్ లో వస్తున్న ట్రిపుల్ ఆర్ మూవీ దాన్ని చేదిస్తుందా అన్నదే ఇక్కడ ఆలోచించే విషయం. అయితే ట్రిపుల్ ఆర్ రిలీజ్ డేట్ ని బట్టి చూస్తే సరైన టైమేనా అన్న మాట కూడా ఉంది. జనవరి 7న ఈ మూ వీ రిలీజ్ అవుతోంది. ఇక జనవరి 14న మరో పాన్ ఇండియా మూవీ రాధేశ్యామ్ రిలీజ్ అవుతోంది. 15న బంగార్రాజు మూవీని నాగార్జున ముందుకు తెస్తున్నాడు అంటున్నారు.ఆ విధంగా చూసుకుంటే తెలుగు స్టేట్స్ కి సంబంధించి ఎక్కువ థియేటర్లలో ట్రిపుల్ ఆర్ రిలీజ్ అయినా కూడా ఆ సంబరం అంతా తొలి వారానికే పరిమితం అని అంటున్నారు. 14న రాధేశ్యామ్ మూవీ రిలీజ్ కావడంతో సగం థియేటర్లను ట్రిపుల్ ఆర్ వదులు కోవాల్సి ఉంటుంది. ఇక నాగార్జున మూవీకి కూడా మరికొన్ని థియేటర్లు త్యాగం చేయాలి. అలా చూసుకుంటే ఎంత కలెక్షన్లు కొల్లగొట్టుకున్నా కేవలం ఫస్ట్ వీక్ మాత్రమే తప్ప ఆ తరువాత ఆ ఊపు తగ్గిపోతుంది అన్నదే పాయింట్. లాంగ్ రన్ లో బాహుబలి మాదిరిగా హెవీ రెవి న్యూని కలెక్ట్ చేసే పరిస్థితి అయితే ట్రిపుల్ ఆర్ కి ఉంటుందా అన్నదే ట్రేడ్ పండితుల చర్చగా ఉంది. అదే సమ్మర్ కి కనుక ఈ మూవీ వచ్చి ఉంటే కనీసం పదిహేను నుంచి ఇరవై రోజుల పాటు సోలోగా బొమ్మ లాగించేయడానికి చాన్స్ ఉండేదన్న మాట కూడా ఉంది. ఏది ఏమైనా ట్రిపుల్ ఆర్ ఇప్పటికే లేట్ అయింది కాబట్టి ఈ రిలీజ్ అనివార్యం. దాంతో కలెక్షన్ల మోత ఎలా ఉంటుంది అన్న ఆసక్తి అయితే అందరిలో ఉంది.

## శ్రీవారి సమక్షంలో 'పుష్ప 2' ప్రకటన



అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వంలో రూపొందిన పుష్ప సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. చిత్ర యూనిట్ సభ్యులు చెబుతున్న దాని ప్రకారం ఈ సినిమా రెండు వందల కోట్ల రూపాయలకు పైగా వసూళ్లు దక్కించుకుందట. లాంగ్ రన్ లో మరింతగా ఈ సినిమా వసూళ్లను నమోదు చేస్తుందనే టాక్ వినిపిస్తుంది. భారీ ఎత్తున అంచనాలున్న ఈ సినిమా ను పాన్ ఇండియా రేంజ్ లో విడుదల చేయడం జరిగింది. అన్ని చోట్ల కూడా సినిమా మంచి పాజిటివ్ కలెక్షన్స్ ను రాబట్టిన నేపథ్యంలో చిత్ర యూనిట్ సభ్యులు తాజాగా తిరుపతిలో భారీ సక్సెస్ వేడుక నిర్వహించారు. అల్లు అర్జున్ పాటు చిత్ర యూనిట్ సభ్యులు ఈ వేడుకలో పాల్గొన్నారు.పుష్ప సక్సెస్ వేడుక లో పాల్గొన్న చిత్ర యూనిట్ సభ్యులు నేడు తెల్లవారు జామున శ్రీవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు అందుకున్నారట. వీఐపీ ప్రారంభం దర్శన సమయంలో వీరు స్వామి వారిని దర్శించుకున్నారు.ఆ తర్వాత వేద పండితులు చిత్ర యూనిట్ సభ్యులకు ప్రసాదాలు అందజేసి ఆశీర్వదించారు. ఆ తర్వాత బయటకు వచ్చిన చిత్ర యూనిట్ సభ్యులు సినిమా మంచి విజయాన్ని దక్కించుకున్నందుకు గాను స్వామి వారిని దర్శించుకునేందుకు వచ్చినట్లుగా ప్రకటించారు. అదే సమయంలో నిర్మాతల్లో ఒకరు పుష్ప 2 గురించిన అధికారిక ప్రకటన మరోసారి చేయడం జరిగింది.పుష్ప రెండు పార్ట్ లుగా రాబోతున్న విషయం తెల్సిందే. మొదటి పార్ట్ ను విడుదల చేసిన రోజే రెండవ పార్ట్ ను గురించిన విషయాన్ని ప్రకటించారు. తిరుమల శ్రీవారి సన్నిదానంలో మరోసారి పుష్ప 2 గురించిన ప్రకటన చేయడం జరిగింది. పుష్ప 2 ను వచ్చే ఏడాది ఫిబ్రవరి నుండే ప్రారంభించబోతున్నట్లుగా ప్రకటించారు.పుష్ప రెండు పార్ట్ లకు మద్యలో బన్నీ ఒక సినిమాను చేస్తాడనే వార్తలు వచ్చాయి. కాని పుష్ప 2 ఫిబ్రవరి నుండే మొదలు కనుక బన్నీ మరే సినిమాను మొదలు పెట్టే అవకాశాలు లేవని తెలుస్తోంది. పుష్ప 2 కు సంబంధించి ఇప్పటికే స్క్రిప్ట్ రెడీగా ఉండి ఉంటుంది. కనుక ఎక్కువ సమయం లేకుండా వచ్చే ఏడాది మళ్లీ ఇదే టైమ్ కు విడుదల చేసే అవకాశాలు ఉన్నాయంటున్నారు.

## పుష్ప ప్రచారానికి సామ్ స్కిప్ కారణం?




సమంత కెరీర్ లైఫ్ జర్నీ గురించి అభిమానులకు పరిచయం అవసరం లేదు. కెరీర్ లో ఎన్నో వైవిధ్యమైన చిత్రాల్లో నటించి అవార్డులు రివార్డులతో పాటు ప్రేక్షకుల మెప్పు పొందిన సమంత ఇటీవల పుష్ప చిత్రంలో ఐటమ్ నంబర్ తో ఆశ్చర్యపరిచారు. ఊ అంటావా ఊఊ అంటావా? పాటలో సమంత ఎక్స్ ప్రెషన్స్ .. ఆరబోత గురించి యూత్ పదే పదే ముచ్చటించుకుంటున్నారు. పుష్ప విజయం లో ఈ పాటకు కచ్చితంగా ఒక వాటా ఉందని విశ్లేషిస్తున్నారు. సమంతలో హాట్ కంటెంట్ గ్లామర్ యాంగిల్ పై మరోసారి ఆసక్తికర చర్చ సాగింది. అయితే సమంత అలాంటి చార్ట్ బస్టర్ ఐటమ్ నంబర్ లో నర్తించినా కానీ ఎక్కడా ప్రచారంలో కనిపించలేదు ఎందుకనో! అంటూ సందేహం వ్యక్తమైంది.దీనికి కారణం కూడా తెలిసింది. తాను ఐటమ్ నంబర్ కి ప్రమోషన్ చేయలేనని మేకర్స్ కి ముందే సమంత చెప్పారట. అంతే కాదు పుష్ప ప్రమోషన్స్ సమయంలో నగరంలో అందుబాటులో లేరని కూడా తెలిసింది. సామ్ అప్పటికే కొచ్చి కి వేరే పని మీద వెళ్లారట. దీంతో సమంత ఎక్కడా ప్రచార వేదికలపై కనిపించలేదు. అయితే సమంత తన ఇన్ స్టాగ్రామ్ కథనాల ద్వారా ఊ అంటావా పాటకు ప్రమోషన్ చేయడంతో సరిపెట్టుకున్నారుప్రస్తుతం సమంత వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. శ్రీదేవి మూవీస్ సినిమా.. డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సినిమాతో పాటు...ఓ బేబి నిర్మాతలతో హాలీవుడ్ మూవీ ఇలా లైనప్ చాలా పెద్దగానే ఉంది. తదుపరి రాజ్ అండ్ డీకేతో ఓ వెబ్ సిరీస్ లోనూ సమంత నటించనుందని.. నెట్ ఫ్లిక్స్ తో భారీ డీల్ కుదుర్చుకోనుందని కూడా టాక్ వినిపిస్తోంది.

## రామ్ చరణ్ సినిమాకు ఇంట్రెస్టింగ్ ఫ్లాష్ బ్యాక్

శంకర్.. భారతీయ సినిమాని మరో మెట్టు ఎక్కించిన దర్శకులలో ఒకరు. దక్షిణాదిలో భారీ చిత్రాలకు హై టెక్నికల్ స్టాండర్డ్స్ వున్న చిత్రాలకు ఆయన కేరాఫ్ అడ్రస్ గా నిలిచారు. ఒక సినిమాని టెక్నికల్ గా ఈ రేంజ్ లోనూ తీయొచ్చా? అని మేకర్స్ ఆశ్చర్యపడే స్థాయిలో ఆయన తన సినిమాలని తెరకెక్కించారు. ఆయన మేకింగ్ చాలా సందర్భాల్లో టాక్ ఆఫ్ ది ఇండియన్ సినిమాగా నిలిచింది. అంతే కాకుండా శంకర్ కెరీర్ లో ఇప్పటి వరకు చేసిన చిత్రాలన్నీ భారీ బడ్జెట్ లో హై టెక్నికల్ వ్యాల్యూస్ తో చేసినవే.శంకర్ ఎంత టెక్నాలజీని నమ్ముకున్నా నేటీవిటీని భావోద్వేగాలని మాత్రం వీడలేదు. వాటికి సాంకేతికతని జోడించి వెండితెరపై అద్భుతాలు చేశారు. అదే ఆయనని తిరుగులేని దర్శకుడిగా నిలబెట్టింది. ఏ సినిమా చేసిన ఆ కథ వెనక ఓ ఫ్లాష్ బ్యాక్ బలమైన ఎమోషన్ తప్పని సరి. అదే అతని సినిమాలకు ప్రధాన యుఎస్పీగా మారింది. జెంటిల్మెన్ లో వీనీత్ ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్... భారతీయుడులో సేనాపతి ఎపిసోడ్.. అపరిచితుడులో నిర్లక్ష్యం తన చెల్లి చనిపోయిన ఎపిసోడ్... ఇవే ఈ సినిమాలకు ప్రధాన ఆయువు పట్టుగా నిలిచాయి.తాజాగా శంకర్ .. రామ్ చరణ్ తో చేస్తున్న సినిమాకు కూడా ఇదే తరహా ఓ ఎమోషనల్ ఫ్లాష్ బ్యాక్ ని సెట్ చేశారట. ఇదే ఈ సినిమాని ఓ రేంజ్ లో హైలైట్ గా నిలబెడుతుందని చెబుతున్నారు. శంకర్ – రామ్ చరణ్ ల తొలి కలయికలో పాన్ ఇండియా రేంజ్ లో రూపొందుతున్న సినిమా ఇది. ఇందులో చరణ్ కలెక్టర్ గా కనిపించబోతున్నారు. సమకాలీన రాజకీయాలపై శంకర్ సంధిస్తున్న వ్యంగ్యాస్త్రం అని ఇప్పటికే ఇండస్ట్రీ వర్గాల్లో ఈ సినిమా హాట్ టాపిక్ గా మారింది.రాజకీయాల కారణంగా నేటి ఉద్యోగ వ్యవస్థ ఎదుర్కొంటున్న సవాళ్లు..దాని తీరుతెన్నులు.. ప్రజల కనీస హక్కుల నేపథ్యంలో ఈ సినిమా సాగుతుందని ఇన్ సైడ్ టాక్. శంకర్ సినిమాల్లో ప్రధానంగా కనిపించే బలమైన ఫ్లాష్ బ్యాక్ ఈ సినిమాకు



కూడా వుంటుందని అదే సినిమాని సరికొత్త మలుపు తిప్పడమే కాకుండా కథనాయకుడి పాత్రకు ప్రధాన బలంగా నిలుస్తుందని చెబుతున్నారు.కొత్త షెడ్యూల్ కథకు కీలకంగా నిలిచే ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్ నేపథ్యంలో సాగనుందని ఈ షెడ్యూల్ త్వరలోనే ప్రారంభం కానుందని మేకర్స్ చెబుతున్నారు. కియారా అద్వానీ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అంజలి సునీల్ హీరో శ్రీకాంత్ జయరామ్ నవీన్ చంద్ర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. %=జ 15 ాఎజ% 50 గా రూపొందుతున్న ఈ మూవీని దిల్ రాజు అత్యంత భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. సాయి మాధవ్ బుర్రా ఈ చిత్రానికి డైలాగ్స్ అందించడం విశేషం.




Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989